అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
బుధవారం 29 మార్చి 2023

ఆయా కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-రామారెడ్డి

మండల కేంద్రానికి చెందిన స్వరూప, స్థానిక పిహెచ్సిలో ఆయాగా పనిచేస్తుంది. అనారోగ్యంతో హైదరాబాదులో చికిత్స పొందుతూ మృతి చెందగా, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు సురేష్ ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి భర్త రామచంద్రమ్‌కు రూ. 24,600 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో పిహెచ్సి వైద్యులు సురేష్, వైద్య సిబ్బంది భీం, శ్రీహరి, శ్రీధర్, బాలయ్య, సాయికుమార్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న వైద్య సిబ్బంది

టీఎస్‌పీఎస్సీ బోర్డుని ప్రక్షాళన చేయాలి

చెప్పులు కుడుతూ ఎస్ఎఫ్ఐ నిరసన

నవతెలంగాణ-కంఠేశ్వర్

టీఎస్‌పీఎస్సీ పేపర్లను లీకేజీ చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాచకొండ విగ్నేష్ డిమాండ్ చేశారు. ఆ బోర్డును పూర్తిగా ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేస్తూ నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ధర్నాచౌక్‌లో మంగళవారం చెప్పులు కుడుతూ నిరసన చేపట్టారు.



వివరాలు మెయిన్‌లో..

అన్ని గ్రామాల్లో మహనీయుల జయంతి వేడుకలు

- జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్

నవతెలంగాణ-కామారెడ్డి టౌన్



సమన్వయ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

మహనీయుల జయంతి వేడుకలు అన్ని గ్రామాల్లో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కామారెడ్డి కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం మహనీయుల జయంతి వేడుకలపై సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. గ్రామాలలో, మున్సిపాలిటీలలో అంబేద్కర్, జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు నిర్వహించే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని చెప్పారు. కామారెడ్డి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో జయంతి వేడుకల సందర్భంగా సమావేశం నిర్వహిస్తామని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి వెంకటేష్, సహాయ బిసి అభివృద్ధి అధికారి యాదగిరి, సమన్వయ కమిటీ ప్రతినిధులు మల్లయ్య, రాజలింగం, రాజయ్య, సిద్ధి రాములు, శివరాములు, దేవుల, నరేందర్, బాలయ్య పాల్గొన్నారు.

సూచనలు పాటిస్తే తెగుళ్ల నివారణ

నవతెలంగాణ-సదాశివనగర్




మండలంలోని వివిధ గ్రామాల్లో వరి పంటను ఏఈవో శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. అనంతరం అడ్లూర్ ఎల్లారెడ్డి రైతువేదికలో రైతులతో సమావేశం నిర్వహించి పంట తెగుళ్ల నివారణపై అవగాహన కల్పించారు. వరిలో ఎక్కువగా అగ్గితెగులు, ఆకు ముడత పురుగు ఆశించిందని తెలిపారు. అగ్గి తెగులు నివారణకు ఫికాగజిస్ట్రోబిన్ ట్రైసిక్లోజోన్ 2 ఎంఎల్ లీటర్ నీటిలో కలిపి స్ప్రే చేయాలని, ఆకుముడత పురుగు నివారణకు క్లోరాంతని లిప్రోల్ 60 ఎంఎల్ లీటర్ నీటిలో కలిపి స్ప్రే చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు కుమ్మరి అంజయ్య, వెంకటి, షేకెల్లి రాజయ్య, సంజీవులు, పయ్యావుల లింగామయ్య, తిరుపతి విట్టల్, ప్రేమాకుమార్ పాల్గొన్నారు.


గోపాలమిత్రల ఇంటర్వ్యూలకు మోక్షమెప్పుడు?

- పలుమార్లు అకారణంగా వాయిదా
- తాజాగా నిన్నటి ఇంటర్వ్యూ ఏప్రిల్ 4వ తేదీకి మార్పు

నవతెలంగాణ-నిజామాబాద్ ప్రాంతీయ ప్రతినిధి







ఇంటర్వ్యూల తేదీలు మార్చుతూ దరఖాస్తు దారులకు వచ్చిన మెసేజ్‌లు

పశుసంవర్ధక శాఖలో గోపాలమిత్రల నియామకానికి మోక్షం లభించడం లేదు. ప్రతిసారీ ఇంటర్వ్యూ తేదీ ప్రకటించడం, తీరా గడువు వచ్చిన తరువాత అకారణంగా వాయిదా వేయడం తంతుగా మారింది. ఇప్పటికీ మూడుసార్లు ఇంటర్వ్యూ తేదీలను మార్చారు. దీంతో దరఖాస్తుదారులు తీవ్ర నిరాశ చెందుతున్నారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లావ్యాప్తంగా 16 మంది గోపాల మిత్రల నియామకానికి ఈ యేడాది జనవరిన నోటిఫికేషన్ విడుదల చేశారు. కానీ ఇంటర్వ్యూలు నిర్వహించడంలో జాప్యం చేస్తున్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో మూగజీవులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నిజామాబాద్‌లో 12, కామారెడ్డిలో 4 గోపాలమిత్ర కేంద్రాలను గుర్తించాలని గతేడాది ఆగస్టులో నిర్ణయించారు. ఈ మేరకు జిల్లా అధికారులకు కేంద్రాలను గుర్తించాలని ఆదేశించారు. రాష్ట్ర అధికారుల నిర్ణయం మేరకు సెప్టెంబర్ మాసం నాటికి 12 గోపాల మిత్ర కేంద్రాలను గుర్తించారు. అయితే ఈ కేంద్రాలకు 16 మంది గోపాల మిత్రలను నియమించాలని ఈ యేడాది జనవరిలో నిర్ణయించారు. దీంతో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా వందలాది మంది దరఖాస్తుదారులు ఈ పోస్టులకు దరఖాస్తులు చేసుకున్నారు. మొదట ఈ నెల 2వ తేదీన ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని పశుసంవర్ధకశాఖ అధికారులు ప్రకటించారు. కానీ తీరా అదే రోజు ఇంటర్వ్యూ రద్దు చేసినట్టు ప్రకటించారు. అదే రోజు ఉదయం దరఖాస్తుదారులకు ఈ మేరకు ఫోన్లలో సందేశాలు పంపారు. తదుపరి తేదీ ప్రకటిస్తామని సందేశం పంపారు. 20 రోజుల తరువాత మరోసారి ఇంటర్వ్యూల కోసం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 28వ తేదీ(మంగళవారం) నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ మేరకు 25వ తేదీన ఉత్తర్వులు ఇచ్చారు. తీరా దరఖాస్తుదారులు ఇంటర్వ్యూలకు సిద్ధమైన సమయంలో మళ్లీ ఇంటర్వ్యూ తేదీ మారిందని సందేశాలు పంపారు. తదుపరి ఏప్రిల్ 4వ తేదీన నిర్వహిస్తామని ప్రకటిం చారు. అయితే ఆ తేదీలో అయినా నిర్వహిస్తారా లేదా అన్నది అనుమా నంగా ఉంది. అయితే ప్రతిసారీ తేదీలు ప్రకటిస్తూ ఎందుకు వాయిదా వేస్తున్నా రని దరఖాస్తుదా రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఇంట ర్వ్యూలు జిల్లాలోని సారంగపూర్ కార్యాలయంలో జరగాల్సి ఉంది.

పశువులకు కృత్రిమగర్భదారణ, మూగజీవులకు వ్యాక్సిన్లు వేయడం ఇతర వైద్య సేవలు అందించడంలో గోపాలమిత్రలు కీలకంగా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. కామారెడ్డి జిల్లాలో మొత్తం 10,60,828 మూగజీవాలు న్నాయి. ఇందులో తెల్లపశువులు 1,14,092, గేదెలు 1,87,803, గొర్రెలు 5,89,655, మేకలు 1,69,278 ఉన్నాయి. అయితే పశుసంవర్ధకశాఖలో వివిధ హోదాలో మొత్తం 132 మంది పని చేయాల్సి ఉండగా.. 95 మంది పని చేస్తున్నారు.

నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 12,00,318 మూగజీవాలు ఉన్నాయి. గోజాతి పశువులు 1.01 లక్షలుండగా, గేదె జాతి పశువులు 2.06 లక్షలు, గొర్రెలు 7.35 లక్షలు, మేకలు 1.56 లక్షలున్నాయి. వివిధ హోదాల్లో 225 మందికి గాను 89 మంది విధులు నిర్వర్తిస్తున్నారు.

మా ఊరికి బస్సువచ్చిందోచ్

- బస్సు సర్వీస్ ప్రారంభం పట్ల గ్రామస్తుల హర్షం

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్



బస్సు ఎదుట గ్రామస్తులు

మండల కేంద్రం నుండి బాబుల్‌గావ్ గ్రామానికి ఆర్టీసీ అధికారులు సోమవారం నాడు సర్వీసు ప్రారంభించారు. దీంతో మంగళవారం నాడు తలాబ్ గేటు తండా వద్ద యువకులు ప్రజలు నాయకులు కొబ్బరికాయలు కొట్టారు. మొన్న మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో జుక్కల్ శాసన సభ్యులు హన్మంత్ షిండే దృష్టికి మాండలంలోని అంజనీ,శివపూర్,తలాబ్ తండా ,చవనితండా, పోచారం తండా,విట్టల్ వాడి పలు తండాల ప్రజలు పెద్ద కొడపగల్ నుండి మండలంలోని చివరి గ్రామం బాబుల్ గావ్ గ్రామానికి బస్సు సర్వీసు ను ప్రారంభించలాని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బాన్సువాడ డిపో అధికారులతో మాట్లాడి బస్సు సర్వీస్‌ను అందుబాటులోకి తెచ్చారని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వేళల్లో బస్సు సౌకర్యం ఉందని దీన్ని చుట్టు గ్రామ ప్రజలు ఉపయోగించుకోవలని ఆర్టీసీ అధికారులు సూచించారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

నవతెలంగాణ-బిచ్కుంద

బిచ్కుంద మండలంలోని పుల్కల్ మంజీరా పరివాహక ప్రాంతంలో సోమవారం సాయంత్రం పేకాట ఆడుతున్న పదిమందిని అదుపులో తీసుకొని వారి వద్ద నుండి 9,040 రూపాయలు జప్తు చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై శ్రీధర్ రెడ్డి తెలిపారు. గత కొంతకాలంగా మంజీరా పరివాహక ప్రాంతాల్లో కొందరు ముఠాగా ఏర్పడి ఒకే ప్రాంతంలో కాకుండా రోజు ఒక ప్రాంతంలో పేకాట శిబిరాలు నిర్వహిస్తున్నారని పక్కా సమాచారం మేరకు గత వారం రోజులుగా నిఘా ఏర్పాటు చేసి పేకాటరాయలను పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో ఎవరైనా పేకాట శిబిరాలు నిర్వహించిన, పేకాట ఆడిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఎస్ఎస్ శ్రీధర్ రెడ్డి హెచ్చరించారు.

ఫిర్యాదుదారులే నేరుగా పోలీస్‌స్టేషన్ రావాలి

ఎస్ఐ సుధాకర్

నవతెలంగాణ-గాంధారి



ఏదైనా సమస్యలపై ఫిర్యాదు చేసేందుకు నేరుగా ఫిర్యాదిదారులే పోలీస్ స్టేషన్‌కు రావాలని ఎస్ఐ డి. సుధాకర్ సూచించారు. గాంధారి పోలీస్ స్టేషన్ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ఆయన మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఫిర్యాదారు నేరుగా పోలీస్ స్టేషన్ రావాలని మధ్యవర్తులను సంప్రదించవద్దని ఫిర్యాదులు నేరుగా వచ్చి సమస్య మాకు సమస్య తెలిపితే దరఖాస్తు మీకు రాయరాకున్నా పోలీస్ స్టేషన్లో సిబ్బంది దరఖాస్తు రాస్తారని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే తప్పనిసరిగా కేసు నమోదు చేస్తామని బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం వల్ల మాటా మాటా పెరిగి గొడవలు జరుగుతున్నాయని అలాగే మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని స్పష్టంచేశారు. వాహనాల నంబర్లు మార్చడం దిద్దడం గానీ చేస్తే కేసు నమోదు చేస్తామని స్పష్టంచేశారు.

నేడు జనచైతన్య యాత్ర ముగింపు సభ

- పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకట్‌గౌడ్ పిలుపు
- బీజేపీ మతోన్మాద కార్పొరేట్ విధానాలపై కరపత్రాల పంపిణీ

నవతెలంగాణ-లింగంపేట్



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సీపీఐ(ఎం), బీఆర్ఎస్ నాయకులు

కేంద్ర అవలంబిస్తున్న కార్పోరేట్ అనుకూల, ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన జన చైతన్య యాత్ర ముగింపు సభ హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్‌లో నిర్వహించను న్నామని, పార్టీ శ్రేణులు, అభిమానులు ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకట్‌గౌడ్ పిలుపు నిచ్చారు. లింగంపేట్ మండలం పోల్కంపేట్‌లో జనచైతన్య యాత్ర కరపత్రాలను బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దివిటి రమేశ్, సర్పంచ్ పద్మనాగరాజు ఏఎంసీ డైరెక్టర్ రాజశేఖర్‌రెడ్డితో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీజేపీ మతోన్మాద కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా సంక్షేమం మతసామ రస్యం ప్రజాస్వామ్యం సామాజిక న్యాయం కోసం సీపీఐ(ఎం) అఖిలభారత కమిటీ పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో 2023 మార్చి 17 నుండి 29 వరకు జన చైతన్య యాత్రలు చేపట్టినట్టు తెలిపారు. దానిలో భాగంగా మార్చ్ 29వ తేదీన జన చైతన్య యాత్ర ముగింపు సభ సందర్భంగా ఇందిరా పార్క్ వద్ద జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని జిల్లాలో ప్రజలు ప్రజాసానికవాదులు లౌకికవాదులు మేధావులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్ విధానాలు మోడీ అమీత్‌షా నేతృత్వంలో కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్ల రూపాయలు కట్టబెడుతూ ప్రజలపై భారాలను మోపుతూ 23 కోట్ల మందిని పేదలుగా చేశారని దేశమంటే అంబానీ ఆదానిల సొత్తుగా మార్చేశారని అన్నారు. నూనెలు గ్యాస్ పెట్రోల్ డీజిల్ తో సహా అన్ని రకాల సరుకుల ధరలు రెండు మూడు రెట్లు పెంచారని, 2014లో 410 రూపాయలు ఉన్న గ్యాస్ ధర 1150 రూపాయలకు పెరిగిందని ఈ ధరల పెరుగుదల వల్ల కార్పొరేట్లకు వేల కోట్ల రూపాయలు లాభాలను పోగేసుకుం టుండగా.. పేదలు పస్తులుండే పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని గద్దెనెక్కిన బిజెపి ఉన్న ఉద్యోగాలను పీకేస్తోందని, నిరుద్యోగ శాతం రోజురోజుకు దేశంలో పెరుగుతుందని అన్నారు. ప్రజాస్వామ్య హక్కులను కూడా హరించేందుకు కేంద్ర ప్రభుత్వం పూనుకుంటుందని, బిజెపి ప్రభుత్వ పాలనపై విమర్శలు చేసిన మీడియా పైన కూడా ప్రజాస్వామ్యవాదుల పైన కూడా తీవ్రమైన దాడులను తెగబడుతున్నదని అన్నారు. కావున బిజెపి సాగిస్తున్న పాలనను గద్దె దించేంతవరకు అందరూ కలిసి పోరాటం చేయాలని చట్టబద్ధంగా రావలసిన హక్కుల కోసం ఐక్యంగా పోరాడుదామమని, సామాజిక తరగతులపై కేంద్ర ప్రభుత్వ దాడిని ఎండకడుతూ ప్రజాస్వామ్య వాదులందరూ ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామనుజ చారి, సీనియర్ నాయకుడు చిలమంతుల సత్యం, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రమేష్ నాయకోటి చిన్ను తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కేసు కొట్టివేత

- హర్షం వ్యక్తం చేసిన సీపీఐ(ఎం) నాయకులు



కోర్టువద్ద మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

పోడుభూమిని సాగు చేసుకున్న గిరిజనుల భూములను లాక్కునేందుకు హరితహారం పేరుతో ప్రభుత్వం మొక్కలు నాటేందుకు యత్నించగా.. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గిరిజనులతో కలిసి ఆ భూమిలో సాగు చేపట్టడంతో అటవీ, పోలీస్ శాఖ వారు 2016లో కేసు పెట్టగా.. ఎట్టకేలకు ఎల్లారెడ్డి కోర్టు కొట్టివేసినట్టు నాయకులు తెలిపారు. మంగళవారం ఎల్లారెడ్డి కోర్టు వద్ద నాయకులు వివరాలు వెల్లడించారు.

2016 సంవత్సరంలో గాంధారి మండలం- నేరెళ్ల తండాలో గిరిజనులు తరాల నుండి అనేక సంవత్సరాలుగా పోడు భూమిని సాగు చేసుకుంటున్నారు. ఆ భూమిపై ఆధారపడి వ్యవసాయం చేసుకుంటున్నారు. జీవనం కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం2016 లో హరితహారం పేరుతో ప్రభుత్వం గిరిజనుల భూమిని లాక్కోవడానికి యత్నించింది. గిరిజనులు వ్యవసాయం చేసుకోకుండా దౌర్జన్యంగా పోలీసులను పెట్టి గిరిజనులపై దాష్టికాన్ని ప్రదర్శించింది. ప్రభుత్వ చర్యకు నిరసనగా, గిరిజనులకు అండగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పోడు భూమిలో గిరిజనులు వ్యవసాయం చేసుకునేందుకు అనుమతించాలని పెద్ద ఎత్తున పోరాటం చేసింది. ఆ సందర్భంగా అటవీ శాఖ, పోలీస్ శాఖ అక్రమంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు నూర్జహాన్, జిల్లా కమిటీ సభ్యులు మోతీరాం, రవీందర్‌తో పాటు ఏడుగురిపై అక్రమ కేసును బనాయించి జైలులో నిర్బంధించింది. మంగళవారం మార్చ్ 28న ఎల్లారెడ్డి మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు కేసును కొట్టివేసింది. అక్రమ కేసులు ఎన్నటికీ నిలవని, ఈ కేసులో బాధితుల పక్షాన వాదించిన అడ్వకేట్ పండరికి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

ఐడీసీఎంఎస్‌కు రూ.3 కోట్ల ఆదాయం

- మహాసభలో చైర్మన్ సంబార్ మోహన్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



మాట్లాడుతున్న మోహన్

ఐడిసిఎంఎస్‌కు మూడు కోట్ల ఆదాయం వచ్చిందని ఐడిసిఎంఎస్ అధ్యక్షులు సంబార్ మోహన్ అన్నారు. ఇంతటి ఆదాయం సమకూర్చి నందుకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ది ఇందూర్ జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (ఐ.డి.సి.యం.యస్.) లిమిటెడ్ 53వ మహజన సభ సమావేశం ప్రధాన కార్యాలయంలో ఐడిసిఎంఎస్ అధ్యక్షులు సంబారి మోహన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 2021 నుండి ఫిబ్రవరి 2022 వరకు 1794.67 కోట్ల వ్యాపారము చేయగా 3.34 కోట్లు ఆదాయం వచ్చిందని, దినంతటికి రాష్ట్రంలో సహకార సంఘాల అభివృద్ధి కొరకు సహాయ సహకారములు అందిచిన రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు రైతుల పక్షణ ఉంటూ సహకార సంఘాల కు మేలు కలిగేవిదంగా రైతు పక్షపాతి అయినందుకు ముఖ్యమంత్రి కి ప్రత్యేక ధన్యవాద ములు తెలిపారు. పాలకవర్గం ఏర్పడిన నాటికి 15 వరి కోనుగోలు ధాన్యం కేంద్రాలు ఉండేవని, ఈ 2 సంవత్సరాలలో 47 కేంద్రాలకు పెంచిన ట్టు తెలిపారు. అదే విధముగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వరి, ఎరువుల వ్యాపారము నిర్వహించా మని, ఇంతటి వ్యాపారాలు నిర్వహించేందుకు సహకరించి ప్రజాప్రతనిజధులకు, అధికారులకు, మహజన సభ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ.డి.సి.యం.యస్. ఉపాధ్యక్షులు ఏదుళ్ళ ఇంద్రసేన రెడ్డి, ఎన్.డి.సి.సి.బి. డైరెక్టర్లు, ఐ.డి.సి.యం.యస్ డైరెక్టర్లు, నిజామాబాద్ జిల్లా సహకార అధికారి కె.సింహాచలం, పి.ఎ.సి.యస్. చైర్మన్లు, ఐడిసిఎంఎస్ బిజినెస్ మేనేజర్ కె.నగేష్ సిబ్బంది పాల్గొన్నారు.

జొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

మహాజన సభలో రైతుల డిమాండ్

నవతెలంగాణ-పిట్లం



మాట్లాడుతున్న రైతులు

రబీ సీజన్‌కు గాను రైతులు పండించిన జొన్న పంట కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని చిల్లేర్గి ప్రాథమిక సహకార సంఘం హెడ్ క్వార్టర్ రాంపూర్ (కలాన్) గ్రామంలో చైర్మన్ ఒంటరి శపథం రెడ్డి అధ్యక్షతన మహాజనసభ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ జొన్న పంటల కొనుగోలులో ప్రభుత్వం అలసత్వం వహించకుండా పంట చేతి కందిన వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతులు కోరారు. పంటల పెట్టుబడికిగాను తాకట్టు పెట్టె గోల్డ్ రుణాలపై 10 శాతం వడ్డీ నుండి 9 శాతానికి తగ్గింపు చేయాలని రైతులు కోరారు. ఇటీవల సంఘం హెడ్ క్వార్టర్ లో ఎమ్మెల్యే హన్మంత్ షిండే చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించుకున్న ఆఫీస్ భవన నిర్మాణం నకు 13 లక్షల రూపాయలు ఏ మూలకు సరిపోవని రైతులు పట్టు పట్టడంతో అట్టి భవనమునకు 20 లక్షల రూపాయలకు పెంచుతూ మొరం పనులకు గాను మరో 10 లక్షలు కేటాయించారు. సంఘం పరిధిలోని బండాపల్లి గ్రామంలో 250 మెట్రిక్ టన్నుల గోదాము నిర్మాణమునకు సభ ఏకగ్రీవ తీర్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పుట్టి రాములు, డైరెక్టర్లు శ్రీరాములు, డాకూరి వెంకట్ రెడ్డి, విండో పరిధిలోని సర్పంచులు , డైరెక్టర్లు , సీఈవో సంతోష్ రెడ్డి , సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా సంఘానికి సోలార్ యూనిట్

నవతెలంగాణ-సదాశవనగర్

మండలంలోని ఉత్నూర్ గ్రామంలో మహిళా సంఘాల సహాయంతో సోలార్ యూనిట్ ఏర్పాటు చేశారు. ఉత్నూర్ గ్రామానికి చెందిన భూపల్లి శోభ డ్వాక్రా మహిళా సంఘాల సహకారంతో సోలార్ యూనిట్ పెట్టుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీ సౌజన్య, ఉపసర్పంచ్ శివపాటిల్, సీఏలు ప్రవీణ్, సురేందర్ మహిళా సంఘం తదితరులు పాల్గొన్నారు.

కంటివెలుగును వినియోగించుకోవాలి

- అడిషనల్ కలెక్టర్ చంద్రమోహన్

నవతెలంగాణ-మద్నూర్/రామారెడ్డి/లింగంపేట్/జుక్కల్



రామారెడ్డి మండలంలో ఈసన్నపల్లిలో..

కంటివెలుగు శిబిరాన్ని 18 ఏండ్లు నిండినవారందరూ వినియోగించుకోవాలని, కంటిపరీక్షలు నిర్వహించుకోవాలని అడిషనల్ కలెక్టర్ చంద్రమోహన్ సూచించారు. డొంగ్లీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం సందర్శించి వైద్య సిబ్బంది పనితీరును పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. కుర్ల గ్రామంలో కొనసాగుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రజలు కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కంటిచూపు ప్రతి ఒక్కరికి ముఖ్యమైందని ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు పథకంతో ప్రతి ఒక్కరికి కంటిచూపు పరీక్షలు నిర్వహించి అవసరమున్న వారికి కంటి అద్దాలు గాని మోతి బిందు వచ్చిన వారికి ఉచిత ఆపరేషన్లు గానీ ప్రభుత్వమే చేయిస్తు న్నట్టు తెలిపారు. ఆయన వెంట వెంట కుర్ల సర్పంచ్ అలాగే ఆ గ్రామ పెద్దలు నాగేష్ పటేల్, డోంగ్లి మండల తహసీల్దార్ క్రాంతి కుమార్ ఉన్నారు.

రామారెడ్డి : మండలంలో మద్దికుంట, ఇసన్నపల్లె గ్రామాల్లో కంటి వెలుగు కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈసన్న పల్లిలో 800 మందికి పరీక్ష లక్ష్యంగా ప్రారంభించిన కార్యక్రమం రెండవ రోజు మంగళవారం 257 మందికి పరీక్షలు నిర్వహించి 22 మందికి కంటి అద్దాలు అందించగా, 44 మందికి ఆర్డర్ ఇచ్చినట్లు వైద్యులు హరీష్ కుమార్ గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో ఏఎన్ఎం జ్యోతి, సిబ్బంది రుక్మిణి, అనిత, భూదేవి తదితరులు ఉన్నారు.

కంటివెలుగు ప్రారంభం

లింగంపేట్ : మండలంలోని పోల్కంపేట్ గ్రామంలో మంగళవారం సర్పంచ్ పద్మనాగరాజు కంటివెలుగు క్యాంప్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి హిమబిందు, ఎంపీటీసీ వెంకటి, ఉపసర్పంచ్ రామానుజా చారి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేష్, ఏఎంసీ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ కిష్టారెడ్డి గారి సంజీవ్ రెడ్డి, బిఆరెస్ గ్రామ అధ్యక్షుడు రమేష్, విడిసి అధ్యక్షుడు సిద్దిరాములు, తదితరులు పాల్గొన్నారు.



డోంగ్లి ఆస్పత్రిని సందర్శించిన అదనపు కలెక్టర్

కంటివెలుగు సిబ్బందికి సన్మానం

జుక్కల్ : మహమ్మదాబాద్‌లో కంటి వెలుగు అధికారుల బృందానికి మంగళవారం సర్పంచ్ సాయిలు సన్మానించారు. గ్రామంలో శిబిరం నిర్వహించి పరీక్షలు చేసిన వైద్యులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ లలిత, కార్యకర్తలు రామన్న పాల్గొన్నారు.

పంటలు పరిశీలన



నవతెలంగాణ-ఏర్గట్ల
మండలకేంద్రంలో మండల వ్యవసాయాధికారి అబ్దుల్ మాలిక్ వరి, సజ్జ, నువ్వుల పంటలను పరిశీలించారు. వరి, సజ్జలో ఆశించే కాండం తొలుచు పురుగుకు, నువ్వులో ఆశించే వడలు తెగులుకు నివారణ చర్యలను రైతులకు తెలిపారు. రైతులకు సలహాలు సూచనలు అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉపేందర్ రెడ్డి, మండల రైతు బంధు అధ్యక్షులు సున్నపు అంజయ్య, జిల్లా రైతుబంధు సభ్యులు నెరేళ్ల లింగారెడ్డి, రైతు బంధు గ్రామ అధ్యక్షులు బద్దం ప్రభాకర్, ఏఈఓ లు స్నేహ, సచిన్, రైతులు పాల్గొన్నారు.

నేడే బార్ అసోసియేషన్ ఎన్నికలు

నవతెలంగాణ-ఆర్మూర్



పట్టణ బార్ అసోసియేషన్ ఎన్నికల పోలింగ్‌ను నేడు నిర్వహించనున్నారు. అధ్యక్ష పదవికి విప్లవ్ కిరణ్, తెడ్డు నర్సయ్య, చిన్నయ్య, కోశాధికారి పదవికి కొండి పవన్, అరుణ్, గ్రంథాలయ కార్యదర్శి పదవికి శ్రీనివాస్ సురేష్ మధ్య పోటీ నెలకొంది. కార్యక్రమంలో జగదీశ్వర్ రెడ్డి, కృష్ణంరాజు, దేవన్న, ఆవరి రమేష్, బుట్టి మధు, కోనేరు, పవన్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధిపై సమీక్ష


మాట్లాడుతున్న ఎంపీడీవో

నవతెలంగాణ-రెంజల్
మండలంలో గత నాలుగు సంవత్సరాల కాలంలో జరిగిన అభివృద్ధి పనులపై మండల ప్రత్యేక అధికారి రాములు సమీక్ష సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. పల్లె ప్రగతి అభివృద్ధి పనుల్లో భాగంగా చేపట్టిన పనుల వివరాలను గ్రామ కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డు, శ్మశాన వాటిక లభివృద్ధి, హరితహారం తదితర అంశాల్లో ఆయా గ్రామాల్లో జరిగిన అభివృద్ధి గురించి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పనులలో కూలీలకు అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వేసవిలో కూలీలకు డేరాలు నిర్మించి నీడను కల్పించాలని ఆయన సూచించారు. ప్రతి గ్రామంలో ఉపాధి హామీ ద్వారా చేపట్టిన వివరాలను ఆయన తెలుసుకున్నారు. సోఫిట్స్ ఏ గ్రామాలలో ఎన్నెన్ని పూర్తి చేశారు వివరాలను తెలియజేయా లన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్, ఎంపీ ఓ గౌసుద్దీన్, సూపరింటెంట్ శ్రీనివాస్, ఏపీఒ శరత్ చంద్ర, మండల విద్యాశాఖ అధికారి గణేష్ రావు, గ్రామ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలు తీసుకోవడం ఆరోగ్యకరం

- అంగన్వాడి కేంద్రాల్లో పోషణ పక్షోత్సవాలు
- సీమంతం.. అన్నప్రాసన

నవతెలంగాణ-విలేకరులు


ఏర్గట్లలో గర్భిణులకు సీమంతం నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు, ఐసీడీఎస్ అధికారులు

నిజామాబాద్ రూరల్: పోషణ పక్వాడ్ కార్యక్రమంలో బాగంగా నిజామాబాద్ నగరంలోని మెప్మా కార్యాలయంలో ఐసీడీఎస్ నిజామాబాద్ ప్రాజెక్టు వారు నిర్వహించిన మహిళా స్వయం సహాయక సంఘ అధ్యక్షులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహిళలకు పోషకాహారం, చిరుధాన్యాల వల్ల కలిగే ప్రయోజనాల గురించి సూపర్ వైజర్ నందిని, ఆరోగ్య అధికారి డీపీహెచ్ఎన్ఓ స్వామి సులోచన, మెప్మా డీఎంహెచ్ మాధురి పాల్గొన్నారు. మహిళలు చిరుధాన్యాలు తినడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్య సమతుల్యత, ఎదుగుదలకి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. చిరుధాన్యాలను వాడడం వల్ల కలిగే లాభాలను, పౌష్టిక ఆహారం ఆరోగ్యం విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు.

బోధన్ : బోధన్ పట్టణంలోని పాన్ గల్లిలో గల అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. సూపర్‌వైజర్ ఆసియాబేగం చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. ప్రతిరోజు చిరు ధాన్యాలతో తయారుచేసిన భోజనం తీసుకోవాలని సూచించారు. అనంతరం వంటకాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో పాన్ గల్లి కౌన్సిలర్ సంగీత , అంగన్వాడీ టీచర్లు భులక్ష్మీ, శ్యామల, లోకేశ్వరీ, విజయలక్ష్మి, స్వరూప, పార్వతి, జమున తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్ : పోషణ పక్షోత్సవాల్లో భాగంగా మంగళవారం పట్టణంలోని మామిడిపల్లి అంగన్వాడీ కేంద్రం-1 లో 'వెల్ బేబి షో, నిర్వహించారు. ఆరోగ్యవంతమైన వయస్సు కు తగ్గ బరువు, ఎత్తు ఉన్న పిల్లల్ని ఎంపిక చేసి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ శ్రీదేవి మాట్లాడుతూ 2023 సంవత్సరాన్ని చిరుధాన్యాల సంవత్సరంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందన్నారు. చిరుధాన్యాలైన జొన్నలు, రాగులు, సజ్జలు, అరికెలు, సామలు, కొర్రలు మన నిత్య జీవితంలో భాగం కావాలని తెలిపారు. వీటిలో మన శరీరానికి కావలసిన పోషకాలు అధికంగా అందుతాయన్నారు. కార్బోహైడ్రేట్లు, మినరల్స్, ప్రొటీన్లు, ఫైబర్, బాల్స్, విటమిన్ బి 12 బి , 6 ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు జగదాంబ, శైలజ, సంగీత, గోదావరి, రాజిని, పద్మ పాల్గొన్నారు. మండలంలోని అంకాపూర్ (పోషణ పక్షోత్సవాల్లో భాగంగా పలు కార్యక్రమాలు నిర్వహించినట్టు అంగన్వాడి టీచర్ కరుణ తెలిపారు

ఏర్గట్ల: మండల కేంద్రంలోని రైతు వేదికలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మండల పోషణ పక్ష వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలకు మిల్లెట్ గురించి అవగాహన కల్పించారు. సీమంతాలు, అన్నప్రాసనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ సుధారాణి మాట్లాడుతూ పోషకాహార లోపాలను అధిగమించడానికి తీసుకోవాల్సిన ఆహారంపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని అన్నారు. పండ్లు, కూరగాయల్లో శరీరానికి కావలసిన అతిముఖ్యమైన సూక్ష్మపోషకాలు, విటమిన్లు, ఖనిజలవణాలు, పీచుపదార్థాలు, యాంటీఆక్సిడెంట్లు, ఎక్కువ మోతాదులో దొరుకుతాయని సూచించారు. కార్యక్రమంలో సీడీపీవో స్వర్ణ లత, సూపర్వైజర్లు ఉషారాణి, నాగలక్ష్మి, ఏర్గట్ల సర్పంచ్ గుల్లే లావణ్య గంగాధర్, గర్భిణి స్త్రీలు, బాలింతలు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు

వర్ని : మండలంలోని సైదుపూర్ గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో పోషణ్ పక్వాడ్ చిరుధాన్యాలపై సూపర్వైజర్ మమత అవగాహన కల్పించారు. బాలింతలకు, గర్భిణులకు చిరుధాన్యాలతో కలిగే ఆరోగ్యం గురించి వివరించారు. సర్పంచ్ సమక్షంలో చిన్నారి పిల్లలకు అన్న ప్రాసన్న చేయించారు. బాలింతలకు, గర్భిణీ స్త్రీలు, కిశోర బాలలకు చిరుధాన్యమే మంచి ఆరోగ్యమని తెలిపారు. అనంతరం వారితో పోషణ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సర్పంచ్ రవి రేణుక, టీచర్ సత్తుబాయ్, ఆశాలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

రెంజల్: మండలంలోని నీల గ్రామంలో పోషన్ పక్వాడ లో భాగంగా ఇద్దరు చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించినట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీల రాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులకు, గర్భిణీ, బాలింత మహిళలకు ఆకుకూరలు, కూరగాయతో పౌష్టికారాన్ని అందజేయాలన్నారు. చిరుధాన్యాలను తప్పకుండా వాడేలా అవగాహన కల్పించామ న్నారు. చిన్నారుల తల్లిదండ్రులకు చిరుధాన్యాల వంటకాల పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గౌరాజీ లలిత రాఘవేందర్, పాలకవర్గ సభ్యులు పోసాని, ఈశ్వరి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశలు, ఏఎల్ఎంఎస్ కమిటీ సభ్యులు, గర్భిణీ బాలింత మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

ఆటల్లో విద్యార్థులు

పట్టించుకోని పీఈటీ..?


ఆడుకుంటున్న విద్యార్థులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ
విద్యార్థులకు చదువుతోపాటు ఆటలు ఎంతో ముఖ్యమని, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఆటలు ఆడించడానికి ఒక ప్రత్యేక (ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్, ఫిజికల్ డైరెక్టర్) ఉపాధ్యాయులను నియమించింది. విద్యార్థులకు ప్రత్యేకంగా ఒక పిరియడ్ ఆటలాడించడానికి ఏర్పాటు చేశారు. అయినా విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో ఇతరత్రా ఆటలు ఆడించాల్సిన పీఈటీ టీచర్లు డ్రిల్ పీరియడ్ సమయంలో వారిని వదిలేస్తున్నారు. ఇలా వదిలేయడం ఎంతవరకు సమంజసమని విద్యార్థులు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. నిజామాబాద్ నగరం లోని శంకర్ భవన్ పాఠశాలలో విద్యార్థులకు ఆటలు ఆడించవలసిన క్రీడ ఉపాధ్యాయురాలు విద్యార్థులను డ్రిల్ పిరియడ్‌లో వదిలేశారు. విద్యార్థులు వారు ఆడుకునే ఆటలో దెబ్బలు తగిలించుకున్న, ఆటలోని రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ తెలియకుండా దెబ్బలాడుకున్న, వారి బాధ్యత ఎవరు వహించాలి అని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై హెచ్ఎం రమేశ్‌రెడ్డిని వివరణ కోరగా.. పిఈటి టీచర్ ప్రతినిత్యం డ్రిల్ పీరియడ్‌లో విద్యార్థులకు ఆటలాడిస్తారని తెలిపారు. విద్యార్థులు పర్యవేక్షణలో ఉండే విధంగా పిఈటికి తెలియజేస్తానని తెలిపారు.

బహిరంగ సభను విజయవంతం చేయండి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-మాక్లూర్
జనచైతన్య యాత్ర ముగింపు బహిరంగ సభను విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేష్ తెలిపారు. మండల కేంద్రంలోని మండల కార్యాలయం ఎదుట మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడారు. జనచైతన్య యాత్ర మన రాష్ట్రంలో మూడు జాతాలు నిర్వహించామన్నారు. మొదటి జాత వరంగల్‌లో ఈనెల 17న, రెండవ జాత 23న ఆదిలాబాద్‌లో, మూడో జాత నిజామాబాద్‌లో 24న ప్రారంభమైందన్నారు. ఈ మూడు జాతాలు తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలు తిరుగుతూ ఈనెల 29న ఇందిరాపార్కు చేరుకుంటాయన్నారు. ఈసందర్భంగా నిర్వహించే భారీ బహిరంగ సభకు పార్టీ మాజీ అఖిలభారత కార్యదర్శి పొలిట్ బ్యూరో సభ్యులు ప్రకాష్ కరత్ హాజరవుతున్నారని తెలిపారు. ఈ సభకి పార్టీ సభ్యులు, సానుభూతిపరులు, రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు, మేధావులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్పొరేట్ మోడీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు యాత్ర నిర్వహించామన్నారు. విదేశాల్లో ఉన్న నల్ల డబ్బులు తెస్తానన్న మోడీ ఆ ఊసు ఎత్తడం లేదని, జీరో ఖాతాలకు 15 లక్షలు జమ చేస్తానని ఏ ఒక్కరి ఖాతాలో జమ చేయలేదని తెలిపారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఒక్కరికీ ఇచ్చిందిలేదన్నారు. పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు పెంచుతూ పేద ప్రజలపై బారాలు మోపుతున్నారని, తెలిపారు. పెట్టుబడిదారులకు రాయితీలు ఇస్తూ కార్మిక చట్టాలను 29 చట్టాలను నాలుగు కోడులుగా మార్చటానికి మానుకోవాలని అన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటుపరం చేయటాన్ని ఆపాలని కోరారు. సమావేశంలో మండల కార్యదర్శి కొండ గంగాధర్, విడగొట్టే సాయిలు, బండారి ఎల్లయ్య, గణేష్ జారంగుల నాగేష్, రేపని రాజు, కంది ఎల్లయ్య సంపంగి రవి, ఈడగొట్టి చిన్న వడ్డెన్న , తదితరులు పాల్గొన్నారు.

కులసంఘాలకు అండగా మంత్రి ప్రశాంత్‌రెడ్డి

- బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్


ప్రొసీడింగ్ కాపీలను అందజేస్తున్న అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి
బాల్కొండ నియోజకవర్గంలో మంత్రి ప్రశాంత్ రెడ్డి అభివృద్ధితో పాటు కుల సంఘాలకు అండగా నిలుస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్ అన్నారు. మంగళవారం మండలంలోని ఆయా గ్రామాల్లో కుల సంఘాలకు రాష్ట్ర రోడ్లు భవనాలు గృహ నిర్మాణ శాసనసభ వ్యవహారాల శాఖమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మంజూరు చేసిన నిధుల ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. చౌట్ పల్లిలో మాదిగ ఎస్సీ భవన నిర్మాణానికి రూ.3 లక్షల 50వేలు, కోన సముందర్ లో రజక సంఘం భవన నిర్మాణానికి రూ.3లక్షల 50 వేలు, ఉప్లూర్ గ్రామంలోని ఏకలవ్య సంఘం భవన నిర్మాణానికి రూ.3 లక్షల 50 వేల ప్రొసీడింగ్స్ కాపీలను ఆయా కుల సంఘాలలో నిర్వహించిన కార్యక్రమంలో అందజేశారు.. కార్యక్రమంలో ఎంపీపీ అధ్యక్షురాలు లోలపు గౌతమి, సర్పంచులు మారు శంకర్, ఇంద్రాల రూప రాజు, గడ్డం స్వామి, బద్దం పద్మచిన్నారెడ్డి, వైస్ ఎంపీపీ కాలేరు శేఖర్, ఉప సర్పంచ్ పేరం లింబాద్రి, సొసైటీ చైర్మన్ లు సామ బాపురెడ్డి, కుంట ప్రతాప్, ఎంపిటిసి ఏశాల నరసయ్య, మండల కో ఆప్షన్ సభ్యుడు అజ్మత్ హుస్సేన్, మాజీ సర్పంచ్ గుడిసె అంజమ్మ గ్రామ శాఖ అధ్యక్షులు బోగం అమర్, నవీన్ గౌడ్, ఎస్ఎంసి చైర్మన్ కొమ్ముల రాజేందర్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు వెంకట గౌడ్, బిఆర్ఎస్ నాయకులు, కుల సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించిన ఆర్డీవో

నవతెలంగాణ-రెంజల్


మాట్లాడుతున్న ఆర్డీవో

మండలం లోని తాడ్‌బిలోలి గ్రామంలో ప్రభుత్వ స్థలాన్ని బోధన్ ఆర్డీవో రాజేశ్వర్ ఆదేశించారు. ఇల్లులేని నిరుపేదలకోసం మూడ ెకరాల ప్రభుత్వ స్థలాన్ని సర్వే జరిపించి లేఔట్ చేయాలని బోధన్ ఆర్డీవో రాజేశ్వర్ సర్వేయర్లకు ఆదేశాలు ఇచ్చారు. ఇటీవల ఈ గ్రామాన్ని సందర్శించిన బోధన్ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ అమీర్ దృష్టికి ఈవిషయాన్ని సర్పంచ్ వెలుమల సునీత నర్సయ్య తీసుకువచ్చారు. వెంటనే సర్వే జరిపించి ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి వారికి స్థలాలను కేటాయించాలని ఆర్డీవోకు సూచించారు. త్వరితగతిన పనులను పూర్తి చేసి నిరుపేదలకు అందించాలని ఆయన తహసీల్దార్ రామచందర్‌కు ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రామచందర్, రైతుబంధు జిల్లా నాయకులు ఎండి మౌలానా, మస్కూరి ప్రవీణ్, క్రాంతి కుమార్, సర్వేయర్ పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నివారణపై అవగాహన ర్యాలీ

నవతెలంగాణ-మాక్లూర్



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

మండలం లోని ఏలియా నాయక్ తాండలో టీఎస్ డబ్ల్యూ ఆర్ డి సి డబ్ల్యూ నిజామాబాద్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరంలో నాలుగవ రోజు గ్రామంలో ఎయిడ్స్ అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని మినీ గురుకులం హెచ్ఎం నేనావత్ పద్మజ ప్రారంభించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ విద్య, ఉద్యోగ స్థితిగతులపై గ్రామంలో సర్వే నిర్వహించారనీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.సరిత తెలిపారు. కార్యక్రమంలో మెంబర్ మమత, రాణి పాల్గొన్నారు.

కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు

- మంత్రి ప్రశాంత్‌రెడ్డి

నవతెలంగాణ-మోర్తాడ్


మాట్లాడుతున్న మంత్రి ప్రశాంత్‌రెడ్డి

బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలే పార్టీకి కుటుంబ పట్టుకొమ్మలని మంత్రి ప్రశాంత్ రెడ్డి మంగళవారం అన్నారు. మండల కేంద్రంలోని ఆర్ఎస్‌బి ఫంక్షన్ హాల్‌లో జరిగిన బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సమ్మేళన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉద్యమ సమయంలో స్వల్ప సంఖ్యలో ఉన్న పార్టీ కార్యకర్తలు ప్రస్తుతం కార్యకర్తలను చూసి ఇతర పార్టీ నాయకులు భయపడే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కార్యకర్తల కుటుంబం బీఆర్ఎస్ పార్టీగా ఏర్పడిందని అన్నారు. పార్టీ అధిష్టానం చెప్పిన ప్రతి మాటను తూచా తప్పకుండా పాటించడమే తన కర్తవ్యమని, ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించాలని తన తండ్రి చెప్పిన మాటలను తూచా తప్పకుండా ప్రభుత్వానికి పాలకులకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేస్తూనే ఉంటానని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పథకాలను జీర్ణించుకోలేక ప్రతిపక్ష నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, గత ప్రభుత్వాలు చేయలేని విధంగా బీఆర్ఎస్ పార్టీ గ్రామ గ్రామాన అభివృద్ధి పథకాలను అందిస్తుందని తెలిపారు. గ్రామాల్లో ప్రతిపక్ష నాయకులు వస్తే వారు తెచ్చిన నిధులను ప్రజలకు వివరించాలని అన్నారు. ప్రతిపక్ష నాయకుల నిధులు ఎలా ఖర్చు చేస్తున్నారో ప్రజలు సైతం ప్రశ్నించాలని సూచించారు. మండలం లోని ప్రతి గ్రామ కుల సంఘాలకు నిధులు ఇచ్చిన ఘనత తమ పార్టీకే దక్కుతుందని అన్నారు. తెలంగాణకే ఉపాధి నిధు లు ఇస్తున్నట్లు తప్పు డు ప్రచారాలు చేస్తున్న బీజేపీ నాయకు లను ప్రశ్నించా లని అన్నారు. ఎంపీ నిధులు ఎన్ని లక్షలు తెచ్చాడో అడగాలని అన్నారు. గ్రూప్ వన్ పేపర్ లీకేజీ లో బీఆర్ఎస్ పార్టీ హస్తముందు తప్పుడు ఆరోపణలు చేస్తున్న ప్రతిపక్ష నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారని, పొంతనలేని అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. కార్పొరేటర్లకు అనుగుణంగా బ్యాంకు రుణాలను మాఫీ చేసినందుకు కేసీఆర్ మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే దానికి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వంపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. తాను గెలిస్తే ఐదు రోజుల్లో పసుపు బోర్డ్ పసుపు మద్దతు ధర తెస్తానని హామీనిచ్చిన ఎంపీ బాండ్ పేపర్‌కు విలువ లేకుండా చేశాడని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ బండ ప్రకాష్, మండల గ్రామ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విద్యావిధానంలో మరింత మార్పు

- అన్నామలై యూనివర్శిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వీణ
- రెండో రోజు జాతీయ సదస్సు

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్


మాట్లాడుతున్న ప్రొఫెసర్ డాక్టర్ వీణ

రానున్న పదేళ్లలో విద్యా విధానంలో ఐసిటి పరంగా చాలా మార్పు వస్తుందని అన్నామలై యూనివర్శిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వీణ అన్నారు. సారంగాపూర్ క్యాంపస్‌లో రెండో రోజు జాతీయ సదస్సులో భాగంగా జాతీయ విద్యా విధానం 2020 అనే అంశం పై తమిళనాడు నుండి అన్నామలై యూనివర్సిటీ నుండి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వీణ మాట్లాడుతూ విద్యా విధానం రోజు రోజుకు మార్పు చెందుతుందని, ఈ మార్పు టెక్నాలజీ పరంగా శరవేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. కరోనాకు ముందు ఉన్న విద్య విధానానికి తర్వాత విద్యావిధానంలో చాలా మార్పు వచ్చిందని చెప్పారు. కరోనాకు ముందు విద్యా టెక్నాలజీలో అంతగా అభివృద్ధి చెందలేదు కానీ కరోనా తర్వాత ఐసిటిలో విద్యా విధానం చాలా అభివృద్ధి చెందిందని అన్నారు. 20వ శతాబ్దం, 21 శతాబ్దానికి పోలిస్తే చాలా మార్పు వచ్చిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ఒక టెక్నాలజీ యూనివర్సిటీ కూడా స్థాపించబోతుందని, అలాగే ఒక స్వయం అనే పోర్టల్ ను ఏర్పాటు చేసిందని తెలిపారు. నయా పైసా ఖర్చు పెట్టకుండా ఆ స్వయం పోర్టల్ నుండి అనేక కోర్సులను కూడా నేర్చుకోవచ్చుని, కాబట్టి సోషల్ మీడియా గానీ ఐసీటీ గాని చాలా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ రోజుల్లో మొబైల్ ఫోన్ గాని సోషల్ మీడియా గానీ వాడకుండా ఒక రోజు, గంట ఉండలేక పోతున్నా మని తెలిపారు.

రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడం సిగ్గుచేటు

- మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి
- కాంగ్రెస్ సత్యాగ్రహ దీక్ష

నవతెలంగాణ-బోధన్/మాక్లూర్/ధర్పల్లి


బోధన్‌లో మాట్లాడుతున్న మాజీ మంత్రి

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై ప్రధాని నరేంద్ర మోడీ లోక్ సభలో అనర్హత వేటు వేయడం ప్రజాస్వామ్యానికి చీకటి రోజులని ప్రధాని మోడీ నియంతలా వ్యవహరించడం సిగ్గుచేటని మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి మండిపడ్డారు. మంగళవారం బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో చేపట్టిన సత్యాగ్రహ దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీ రాహుల్ గాంధీ కుటుంబ సభ్యులపై ఎన్నోమార్లు విమర్శించిన పట్టించుకోలేదని, కానీ రాహుల్ గాంధీ ప్రధానిపై చేసిన వ్యాఖ్యలకు కేసు వేయడం కేసును అడ్డం పెట్టుకొని రాహుల్ గొంతు నొక్కడం లాంటి చర్యలు సమంజసం కాదని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆదాని, అంబానీ లాంటి కార్పొరేట్లకు అనుకూలంగా పనిచేస్తూ, ప్రజావ్యతిరేక పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. త్వరలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, నరేంద్ర మోడీ చేసిన అవినీతి పాలనపై నిగ్గుతేలుస్తామని హెచ్చరించారు. దీక్షలో నాయకులు గడుగు గంగాధర్, తాహెర్ బిన్ హందాన్, బోధన్ పట్టణ అధ్యక్షులు పాషా మోహినోద్దీన్, హరికాంత్ చారి, పులి శ్రీనివాస్, మొబీన్, గైని పోచయ్య, వాహిద్, మందన్న రవి, తదితరులు పాల్గొన్నారు.

మాక్లూర్: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై అనర్హత వేటుకు నిరసనగా మండల కేంద్రంలోని మండల కార్యాలయం ముందు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంపీటీసీ వెంకటేశ్వర్ రావు ఆధ్వర్యంలో సత్యాగ్రహ దీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో డిసిసి డెలిగేట్ నాయకులు డేగ పోశెట్టి, గంగాధర్ గౌడ్, రాజేశ్వర్, మోతే సాయన్న, ఆర్మూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విట్టం జీవన్, నందిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెంట ఇంద్రుడు, ఆర్మూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిబాబా గౌడ్, డీసీసీ కోల వెంకటేష్, మాజీ సర్పంచ్ రాజేందర్, కల్లెడ మాజీ ఉపసర్పంచ్ నీలాగిరి శ్రీనివాస్, మాక్లూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పడమటి ప్రవీణ్, మాక్లూర్ మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సిరికొండ మహేష్, నిజామాబాద్ జిల్లా యువజన జనరల్ సెక్రటరీ మంద మహిపాల్, ఆర్మూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బైండ్ల ప్రశాంత్, మాక్లూర్ మండల ఎస్ టి సెల్ అధ్యక్షులు పీర్ సింగ్, ఎన్ఎస్ యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సుద్దపల్లి అఖిల్, మాక్లూర్ మండల మైనార్టీ అధ్యక్షులు సలీమ్, ఆలూరు సీనియర్ నాయకులు విజయ్, ఆర్మూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీలు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ధర్పల్లి: మండల కేంద్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బల్ రాజ్ ఆధ్వర్యంలో సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ రూరల్ ఇంచార్జ్ డా'భూపతి రెడ్డి పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు నగేష్ రెడ్డి,ముప్ప గంగారెడ్డి,చెలిమెల నర్సయ్య, మహేంద్ర, లింగాపూర్ సంతోష్ రెడ్డి, జానారెడ్డి, సుభాష్ రెడ్డి,బాల నర్సయ్య,కుమ్మరి గంగరాజ్యం, రాకేష్, ఇర్ఫాన్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దోమతెరలు పంపిణీ

నవతెలంగాణ - బోధన్
మండలంలోని కల్దుర్కి గ్రామంలోగల జిల్లా పరిషత్ హైస్కూల్లో మంగళవారం కరుణన్న యువసేన ఆధ్వర్యంలో నాయకులు దోమ తెరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కెప్టెన్ కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కల్దుర్కి హైస్కూల్‌తోపాటు, ప్రాథమిక పాఠశాల, రాంపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దోమతెరలు పంపిణీ చేశారు. దోమల నుంచి చిన్నారులకు రక్షణ కల్పించి ఆరోగ్యవంతమైన జీవితాన్ని అందించాలనే లక్ష్యంతో దోమతెరలు నియోజకవర్గ వ్యాప్తంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం శంకర్, భాస్కర్ రాజ్, మాజీ కౌన్సిలర్ ఫయాజుద్దీన్, లొల్లి పర్వయ్య (న్యాయవాది), రాజుగుప్తా, రాజశేఖర్, సాయి రెడ్డి, కల్దుర్కి సొసైటి వైస్ చైర్మన్ సురేష్, పిట్ల అబ్బయ్య, రిత్విక్, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధించుకోవాలి

- ఎంపీపీ సంగెం శ్రీనివాస్


మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీనివాస్

నవతెలంగాణ-నవీపేట్
మహిళలు బ్యాంకు సేవలను వినియోగించుకొని ఆర్థిక అభివృద్ధి సాధించుకోవాలని ఎంపీపీ సంగెం శ్రీనివాస్ అన్నారు. మండలంలోని మహంతం గ్రామంలో స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక సేవలు, డిజిటల్ లావాదేవీలు, ఇన్సూరెన్స్ పథకాలపై మంగళవారం అవగాహనను కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సంగెం శ్రీనివాస్ మాట్లాడుతూ... మహిళలు బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాలను పొంది ఆర్థిక అభివృద్ధిని సాధించుకోవాలని అన్నారు. అంతకుముందు డిఆర్డిఏ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ నీలిమ మాట్లాడుతూ.. వృధా ఖర్చులను తగ్గించుకుని పొదుపులను పెంచుకుంటూ అభివృద్ధి బాట పట్టాలని అన్నారు. డిజిటల్ పద్దతిలో డబ్బులు డ్రా, విత్ డ్రా, బదిలీలు చేయడంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీనియర్ మేనేజర్ మురళి, యు బి ఐ బ్యాంక్ మేనేజర్ చంద్రకాంత్, ఏపిఎం భూమేశ్వర్ గౌడ్, సామక్య అధ్యక్షురాలు ఉషారాణి, సిసి రాజ రమేష్, విజయ మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఆడబిడ్డ మేనమామగా కేసీఆర్


కల్యాణలక్ష్మి చెక్కు అందజేస్తున్న సర్పంచ్ సత్యనారాయణ

నవతెలంగాణ-వర్ని
కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలతో పేదింటి ఆడబిడ్డ పెళ్లిళ్లకు పారితోషం అందిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆడబిడ్డకు మేనమామగా అండగా నిలుస్తున్నారని లక్ష్మాపూర్ సర్పంచ్ సత్యనారాయణ పేర్కొన్నారు. చందూర్ మండలం లక్ష్మాపూర్ గ్రామంలో మంగళవారం కల్యాణ్ లక్ష్మి చెక్కును ఆయన అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ అశ్విని, గ్రామ పార్టీ అధ్యక్షులు రాములు ,పంచాయతీ సెక్రెటరీ, తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ లావాదేవీలపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న ఏపీఎం

నవతెలంగాణ-రాజంపేట్

మండలంలోని కొండాపూర్ క్లస్టర్ కొండాపూర్ ఎస్బిఐ బ్యాంక్ పరిధిలో ఆజాది కా అమృత్ మహోత్సవం 2.0 ప్రోగ్రాం మంగళవారం నిర్వహించినట్టు ఏపీఎం సాయిలు పేర్కొన్నారు. ఇందులో భాగంగా ప్రతి ఒక్క సంఘం, సభ్యులు డిజిటల్ లావాదేవీలు చెయ్యాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ స్వాతి, బ్యాంకు మేనేజర్ నాగరాజు, సిసి బాగయ్య వార్డ్ సభ్యులు, మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు పలువురికి ఆహ్వానం



నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని రామారెడ్డిలో వెలిసిన శ్రీ రాజరాజేశ్వర స్వామి, శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ మంగళవారం ఎమ్మెల్యే జాజాల సురేందర్ కు,ఎస్పీ శ్రీనివాస్ రెడ్డి కి పత్రికను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ దశరథ్ రెడ్డి, స్థానిక సర్పంచ్ దండబోయిన సంజీవ్, టి ఆర్ఎస్ మండల అధ్యక్షులు రంగు రవీందర్ గౌడ్, నారాయణరెడ్డి, భూపతి శ్రీనివాస్, లేగల మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

మా భూమికి హద్దులు చూపాలి

2వ రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్ష


రిలే దీక్షలో నినాదాలు చేస్తున్న సీపీఐ(ఎం) నాయకులు, రైతులు

నవతెలంగాణ-నసురుల్లాబాద్

తమ భూమికి హద్దులు చూపాలని కోరుతూ నసురుల్లాబాద్ మండలం లోని నెమ్లి గ్రామానికి చెందిన రైతులు వారి భార్య పిల్లలతో కలసి తహశీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే నిరాహారదీక్ష మంగళవారం రెండవ రోజుకు చేరుకుంది. సీపీఐ(ఎం) నాయకులు జే, రవీందర్, ఖలీల్ దీక్షకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మత్స్యకారుడు గంగారాం మాట్లాడుతూ 1975 లో వర్షాలు లేక చెరువులు ఎండిపోవడంతో బతుకు తెరువు కోసం ప్రభుత్వం 17 మంది మత్స్యకారులకు వ్యవసాయం సాగు చేసుకోమని పట్టాలిచినట్టు తెలిపారు. కొందరి వద్ద స్తోమత లేక బీడు భూములను చదును చేసుకోలేక అలాగే నిరుపయోగంగా ఉంచుకోగా.. మరికొందరు విక్రయించుకున్నట్టు తెలిపారు. తాము బతుకుదెరువు కోసం పట్టణానికి వలస వెళ్తే.. తమ భూమి హద్దులు చెరిపేశారని, సర్వే చేపట్టి తమ భూమి హద్దులు చూపాలని కోరారు. రవీందర్, ఖలీల్ మాట్లాడుతూ 40 ఇండ్ల క్రితం ప్రభుత్వం పట్టాలు ఇచ్చిన భూమిని ప్రభుత్వ అధికారులు చూపించడం లేదన్నారు. మత్స్యకారుల భూములను రెవెన్యూ అధికారులు చూపించే వరకు రిలే నిరాహార దీక్ష ఇలాగే కొనసాగుతుందన్నారు. రైతు సమస్యలను పట్టించుకునే నేతలే కరువయ్యారని, బుధవారం బాన్సువాడ బోధన్ రోడ్డుపై బైటాయించనున్నట్టు తెలిపారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు పోరాడుతూనే ఉంటామన్నారు. వీరి వెంట గ్రామ మత్స్యకారులు బాధితులున్నారు.

పేదింటి ఆడపిల్లలకు కల్యాణలక్ష్మీ వరం


చెక్కులు అందజేస్తున్న ఎంపీపీ

నవతెలంగాణ-నసురుల్లాబాద్

పేదింటి ఆడపిల్ల లకు కల్యాణలక్ష్మీ పథకం వరంలాంటిని బీర్కూర్ ఎంపీపీ రఘు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అన్నారం, కిష్టాపూర్, బీర్కూర్, వీరాపూర్, బైరాపూర్, మల్లాపూర్, దామరంచ గ్రామాల్లో 19 మంది, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఎంపీపీ రఘు మాట్లాడుతూ పేదల శ్రేయస్సు కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ఈ పథకంతో నిరుపేద యువతుల వివాహాలు సంతోషంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు,వివిధ గ్రామాల సర్పంచులు కార్యదర్శులు హాజరయ్యారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం


సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్

నవతెలంగాణ-జుక్కల్

మండలం లోని మొబాపూర్ గ్రామంలో సీసీ రోడ్డు పనులను సర్పంచ్ జాదవ్ సంజీవ్ మంగళ వారం ప్రారంబించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాదిహమీలో భాగంగా ఐదు లక్షల రూపాయల వ్యయంతో పనులు ప్రారంభించినట్టు తెలిపారు. పనులు నాణ్యతగా చేయాలని గుత్తేదారునికి సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ సంజీవ్ , ఉప సర్పంచ్ సురేఖ రాజు, వార్డు సభ్యులు అంబుదాస్, జేపీఎస్ విజయ్ కూమార్ పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవ వేడుకులకు ఆహ్వానం

నవతెలంగాణ-దోమకొండ

దోమకొండ మండల కేంద్రంలో ని పెద్దమ్మ ఆలయంలో ఏప్రిల్ 14,15 వ తేదీలలో నిర్వహించనున్న వార్షికోత్సవ వేడుకలకు రావాలని సర్పంచ్ అంజలి, ఉప సర్పంచ్ గజవాడ శ్రీకాంత్, పాలకవర్గ సభ్యులకు ముదిరాజ్ కులస్తులు మంగళవారం ఆహ్వానపత్రిక అందజేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు పున్న లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి బోయిని సత్యం, ఉప కార్యదర్శి నాగారపు రాజు., కోశాధికారి కామిండ్ల నర్సింలు, ముఖ్య సలహాదారులు కమిండ్ల కృష్ణ, మాజీ అధ్యక్షులు రాములు, డైరెక్టర్ లు గరిగే సురేష్, రమేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రాజరాజేశ్వర స్వామి ఉత్సవాలు


ఉత్సవాల్లో పాల్గొన్న గ్రామస్తులు

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని వజ్జపల్లి గ్రామంలో రాజరాజేశ్వర స్వామి ఆలయ ఎనిమిదవ వార్షికోత్సవం వైభవంగా నిర్వహించారు. మంగళవారం ఆలయ ఆవరణలో శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే సురేందర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎల్లారెడ్డి కాంగ్రెస్ కోఆర్డినేటర్ వడ్డేపల్లి సుభాష్ రెడ్డి ఉత్సవాలకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉత్సవాలు వివిధ గ్రామాల ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎర్రం నరసయ్య, ఉపసర్పంచ్ ప్రభాకర్‌రావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ఫలాలు..

అర్హుల ఇంటికి చేర్చాలి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే హన్మంత్‌షిండే

- ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే హన్మంత్ షిండే

నవతెలంగాణ-జుక్కల్

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు.. అర్హుల ఇంటింటికీ చేర్చాలని, ప్రజలకు పథకాల లబ్దిపై వివరించాలని ఎమ్మెల్యే హన్మంత్ షిండే అన్నారు. జుక్కల్ మండలం సావర్‌గావ్‌లోని కౌలాస్ నాళా ప్రాజెక్టు వద్ద బీఆర్ఎస్ కార్యకర్తలతో, నాయకులతో ఆత్మీయ సమ్మేళనం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ పథకాలతో ప్రతీ కుటుంబంలో ఎవరికో ఒకరికి లబ్ది చేకూరుతోందని, సమన్వయ కర్తలు వారిని గుర్తించి పథకాల అమలు తీరు, ఇబ్బందులు వాటి ఉపయోగంపై ప్రతి కుటుంబానికి వివరిం చాలని సూచించారు. అన్ని వర్గాలకూ బీఆర్ఎస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు.

రైతులకు 24 గంటల ఉచిత కరెంట్

తెలంగాణ వచ్చిన తరువాత రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ నిరంతరంగా అందిస్తోందని, రైతు బీమా వారి కుటుంబాలకు భరోసా ఇస్తోందని, రైతు బంధు రైతులకు పెట్టుబడిగా ఉపయోగపడుతున్నదని, మద్దతు ధర, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల పక్షపాతీగా కేసిఆర్ ఉన్నారని అన్నారు.

మండలంలో ఖండేబల్లూర్ - సోపూర్ , జుక్కల్ చౌరస్తా నుండి జుక్కల్ వరకు పది కిలోమీటర్లు, జుక్కల్ నుండి మద్నూర్, పెద్ద ఎడ్గి నుండి మహరాష్ట్ర సరిహద్దు వరకు ముఖ్యమైన రోడ్లు వేసుకున్నామని, కొత్తవి మంజూరైయ్యాయని, అవి సైతం టెండర్ దశలో ఉన్నాయని తెలిపారు.

దీంతో పాటు కల్యాణలక్ష్మి, ఆసరపెన్షన్ తదితర పథకాలు నిరుపేదలకు అండగా నిలుస్తున్నట్టు తెలిపారు. ఇవే కాకా మిషన్ భగీరథ, పల్లెప్రగతి, హరితహరం, మిషన్ కాకతీయ, నాగమడుగు ఎత్తిపోతల పథకం, నిజాంసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు పెంచడం, దళితబంధు, మథురా లంబాడిలకు ఎస్టీ జాబితాలో మార్పునకు కృషి జరుగుతున్నట్టు తెలిపారు.

తేనేటీగల దాడి

మరికొంత సేపట్లో ఎమ్మెల్యే ప్రసంగం ముగుస్తుందనే తరుణంలో తేనేటీగల తట్టు కదలికతో తేనెటీగలు దాడి చేయడంతో ఒక్క సారిగా ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, విలేకరులు పరుగులు తీశారు. అనంతరం గ్రామాల వారీగా సర్పంచ్‌లతో రివ్యూ నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఉమాకాంత్ దేశాయి, విండో చైర్మన్ శివానంద్, జాగృతి కన్వీనర్ అనితాసింగ్, బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు నీలుపటేల్, సావర్గావ్, బస్వాపూర్, ఖండేబల్లూర్, వజ్రఖండి(మైలార్), డోన్గాం, (శక్తీనగర్, విజయ్ నగర్), మథురాతాండా, సోపూర్, నాగల్గావ్, లాడేగాం, కేమ్రాజ్ కల్లాలీ, మహమ్మదాబాద్, కౌలాస్, దోస్పల్లి, బంగారుపల్లి, మహిబాపూర్ జీపీల సర్పంచ్ లు, వార్డుమెంబర్లు, కార్యకర్తలు, నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సత్యాగ్రహ దీక్ష


పెద్దకొడప్‌గల్‌లో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఎల్లారెడ్డి/జుక్కల్

రాహుల్ గాంధీపై లోకసభ సభ్యత్వాన్ని రద్దు చేయడాన్ని నిరసిస్తూ ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహ ప్రాంగణం ఎదుట కాంగ్రెస్ పార్టీ ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జి సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. సత్య గ్రహ దీక్ష చేపట్టారు. అంతక ముందు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం, కుట్రపూరితంగా ప్రజలలో రాహుల్ గాంధీకి వస్తున్న జనాధారణ చూసి ఓర్వలేక కుట్రపూరితంగా వ్యవహరిస్తూ లోక్ సభ సభ్యత్వాన్ని రద్దుచేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కేంద్రంలో ప్రధాని మోడీ అదాని, అంబానీలతో చేతులు కలిపి భారతదేశాన్ని దోచుకుంటుందని అన్నారు. రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ అధికారం రాగానే కచ్చితంగా బుద్ది చెప్తామని అన్నారు.. రాజ్యాంగానికి విరుద్ధంగా రాహుల్ గాంధీ సభ్యత్వాన్ని రద్దు చేయడానికి వ్యతిరేకిస్తూ వెంటనే సభ్యత్వాన్ని పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళనలను తీవ్రం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, చిరంజీవి, భాస్కర్, యునుస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీపై కక్ష సిగ్గుచేటు : మాజీ ఎమ్మెల్యే గంగారాం

పెద్దకొడప్‌గల్ : అదానీపై ప్రశ్నించినందుకు ఎంపీ రాహుల్‌గాంధీపై కక్ష కట్టి అనర్హుడిగా ప్రకటించడం సిగ్గుచేటని మాజీ ఎమ్మెల్యే గంగారాం అన్నారు. మండలంలోని గాంధీ చౌక వద్ద జుక్కల్ నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి సత్యాగ్రహ దీక్ష మంగళవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కార్పోరేట్‌లకు మేలు చేసే విధంగా నిత్యావసరాల ధరలు విపరీతంగా పెంచి సామాన్యుల నడ్డీ విరుస్తున్నారని మండిపడ్డారు. దేశం గర్వించేలా రాహుల్ గాంధీ జోడో యాత్ర సాగిందని, మోడీపై ప్రశ్నల వర్షం కురిపిస్తుండటంతో కక్ష కట్టి అనర్హత వేటు వేశారని ఆరోపించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గత ఎన్నికల్లో అచ్చేదిన్ అని అన్నారు కానీ అచ్చేదిన్ ఎక్కడో కానీ సచ్చేదిన్ వచ్చిందని దుయ్యబట్టారు.

వడ్లం గ్రామానికి చెందిన బీజేపీ ఫ్లోర్ లీడర్ నాగరాజు, పిట్లం మండలానికి చెందిన బీజేపీ మోర్చా అధ్యక్షులు లాల్‌సింగ్ కాంగ్రెస్ పార్టీలో చేరగా.. వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో జుక్కల్ నియోజకవర్గంలో ఉన్న 7 మండలాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజల సురేందర్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-తాడ్వాయి

బీఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే సురేందర్ పిలుపునిచ్చారు. తాడ్వాయి మండలం దేమికలాన్ గ్రామంలో మంగళవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని దేనికలాన్, కంకల్పల్లి, ఎర్రపహాడ్, నందివాడ, నందివాడ పల్లెగడ్డ తండా ,ఇంద్రయాల్ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గతంలో ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి పనులు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందని తెలిపారు. ముఖ్యమంత్రి నిరంతరం పేదల కోసం ఆలోచన చేస్తారని తెలిపారు .ఎంతోమంది వృద్దులకు, వికలాంగులకు, వితంతువులకు గతంలో ఏ ప్రభుత్వం అందించని విధంగా ప్రభుత్వం పింఛన్లు అందిస్తూ ఆదుకుంటుందని తెలిపారు. ప్రతి కార్యకర్త ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. ఎంతో మంది విద్యార్థులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. గురుకుల పాఠశాలలో, మైనార్టీ పాఠశాలలో విద్యార్థులకు సన్నటి బియ్యం అందిస్తూ నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రవి, జెడ్పిటిసి రమాదేవి నారాయణ, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మద్ది మహేందర్ రెడ్డి, సదాశివ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పులగం సాయి రెడ్డి, డిసిఎంఎస్ డైరెక్టర్ నల్లవెల్లి కపిల్ రెడ్డి, డాక్టర్ పైడి ఎల్లారెడ్డి, సర్పంచ్ సంజీవులు, వైస్ ఎంపీపీ నర్సింలు, వీడిసి ప్రెసిడెంట్ మేకల రాజు, నాయకులు పొపురాజు, మైపాల్ రెడ్డి ,నారాయణ, రఘుపతి రెడ్డి ,మధుసూదన్ రెడ్డి, గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

పది.. పై చదువులకు పునాది


బిచ్కుందలో విద్యార్థులకు పరీక్ష అట్టల పంపిణీ

- ఉన్నత లక్ష్యాలతో చక్కగా చదవి గమ్యం చేరాలి
- విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్నులు అందజేత

నవతెలంగాణ-మద్నూర్/బిచ్కుంద/ కామారెడ్డిటౌన్/జుక్కల్

ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదివేందుకు వారికి పునాది పదో తరగతి అని కావున విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదవి మంచి మార్కులు తెచ్చుకోవాలని డీసీఈబీ కార్యదర్శి సీతయ్య సూచించారు. పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా పెన్నులు, పరీక్ష అట్టలు మంగళవారమిక్కడ పంపిణీ చేశారు. కార్యక్రమంలో బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమ్‌రావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు కర్రే వార్ అశోక్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

బిచ్కుంద : విద్యార్థులు ఇప్పటినుంచే కష్టపడే తత్వం అలవర్చుకొని ఉన్నత చదువులే లక్ష్యంగా పెట్టుకొని చదివి తమ ఆశయలను సాధించి తమ జీవితానికి బంగారు బాటలు వేసుకోవాలని నిజామాబాద్ జిల్లా పరీక్షల విభాగపు కార్యదర్శి, రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, జెడ్పిహెచ్ఎస్ పెర్కిట్ ప్రధానోపాధ్యాయులు సత్తయ్య అన్నారు. మంగళవారం బిచ్కుంద మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష అట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదవాలని పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకు చదువుకుని తమ తల్లిదండ్రులు కన్న కలలను సాకారం చేసే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్, భూమయ్య, ప్రధానోపా ధ్యాయులు కిషోర్, మనోహర్ ఉపాధ్యాయులు దత్తు గౌడ్, కవిత, శేఖర్ చౌహన్, గంగాధర్ విద్యార్థులు ఉన్నారు.

కామారెడ్డి టౌన్ : రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బ్రాహ్మణపల్లి, పదవ తరగతి పరీక్షలు రాయబోయే 50 మంది విద్యార్థులకు మంగళవారం పరీక్ష అట్టలు, పెన్నులను ఆర్కే విద్యాసంస్థల అధిపతి రొటేరియన్ ముసుకు జైపాల్ రెడ్డి అందజేశారు. విద్యార్థులను ఉద్దేశించి క్లబ్ అధ్యక్షులు సిరిగాద లక్ష్మీనరసింలు మాట్లాడుతూ, విద్యార్థులు పరీక్షలలో చక్కటి ప్రతిభను కనబరిచి, 10వ తరగతిలో మంచి మార్కులను సాధించి, తల్లిదండ్రు లకు, ఉపాధ్యాయులకు, గ్రామస్తులకు గర్వకా రణంగా నిలవాలని సూచించారు. కార్యక్రమం లో రోటరీ క్లబ్ కార్యదర్శి పోలబోయిన సత్యం, రొటేరియన్ జైపాల్ రెడ్డి, నవీన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేంద్ర ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జుక్కల్ : జుక్కల్ జడ్పీహెచ్ఎస్‌లోని 121 మంది పదో తరగతి విద్యార్థులకు పరీక్ష అట్టలు పెన్నులు పంపిణీ చేశారు. హాస్టల్ వార్డెన్ దశరథ్ అల్లుడు వీటిని పంపిణీ చేసినట్టు హెచ్ఎం బస్వంత్‌పటేల్ తెలిపారు. నిజామాబాద్ జిల్లా డిసిఈబి కార్యదర్శి ముఖ్యఅతితిగా పాల్గొని మాట్లాడుతూ పదవ తరగతిలో విద్యార్థులందరూ పాస్ కావాలని, వందశాతం రిజల్ట్ తీసుకురావాలని సూచించారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం


ఎల్లారెడ్డి మండలం బాలాజీ తండాలో..

- అంగన్‌వాడీల్లో పోషన్ అభియాన్
- గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన

నవతెలంగాణ-ఎల్లారెడ్డి/నసురుల్లాబాద్/జుక్కల్

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో మంగళవారం ఐసిడిఎస్, పోషన్ అభియాన్ సంయుక్తంగా 5 జాతీయ పోషణ పక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ పద్మ మాట్లాడుతూ చిరు ధాన్యాల ప్రాముఖ్యత, పోషక విలువలు కలిగిన చిరు ధాన్యాలపై అవగహన కల్పించారు. త్వరగా జీర్ణమయ్యే ఆహారం తీసుకోవడం వలన ఆరోగ్యంగా ఉంటామని గర్భిణిల్లో రక్త హీనత రాకుండా చేయవచ్చని అన్నారు. సజ్జలు, రాగులు, జొన్నలు, కొర్రలు తదితర చిరు దాన్యాల్లో వుండే పోషకాల గురించి వివరించారు. అనంతరం అంగన్వాడీ టీచర్లు తో పోషణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ లత, పోషణ్ అభియాన్ కో ఆర్డినేటర్ ప్రసాద్, అంగన్వాడీ టీచర్లు సుమిత్రా, దుర్గ, లలిత, రామలక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

బాలాజీ తండాలో పోషక మహోత్సవాలు

ఎల్లారెడ్డి మండలం లోని బాలాజీ తండాలో ని అంగన్వాడీ కేంద్రంలో పోషక మహోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణి లకు పోషకాల పై అవగాహన కల్పించారు.గర్భిణులు పాలు, గుడ్లు, కూరగాయలు తినాలని సూచించారు. పౌష్టికాహారం తో తల్లి బిడ్డ ఆరోగ్యం గా వుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ అధ్యక్షు రాలు దేవకరణ, సూపర్ వైజర్ లత, అంగన్వాడీ టీచర్ జయంతి గర్భిణి స్రీ లు పాల్గొన్నారు.

సామూహిక సీమంతం

నసురుల్లాబాద్ : మండలంలోని హాజీపూర్ గ్రామంలో మంగళవారం పోషణ అభియాన్‌లోని పోషణ పక్వాడలో భాగంగా గ్రామంలో మూడు అంగన్‌వాడీ కేంద్రాల్లోని గర్భిణులకు సామూహిక సీమంతం చేశారు. చిన్నారులకు అన్నప్రాసన చేయించారు. సర్పంచ్ అరిగే అంజయ్య అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వాణి పోషకాహారంపై చిరుధాన్యాల (మిల్లెట్ల)పై గర్భిణులకి, బాలింతలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెడ్ మాస్టర్ పార్వయ్య, అంగన్‌వాడీ టీచర్లు వినోద, ఎన్ సునీత, సునీత, అంగన్‌వాడీ లబ్దిదారులు హాజరైయ్యారు.

జుక్కల్ : జుక్కల్ అంగన్‌వాడీల ఆధ్వర్యంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారులు గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. గర్భిణిలకు పౌష్టికాహారంపైన అవగాహన కల్పించారు. 52 కేంద్రాల అంగన్‌వాడీ టీచర్లు ఇంటినుండి తయారు చేసుకుని వచ్చిన వివిధ రకాల పౌష్టికాహారం, ఆకు కూరలు, పదార్థాలను ప్రదర్శించి వాటి ఉపయోగాలు వివరించారు.

పశువైద్యుని సేవలు ప్రశంసనీయం


బండివార్ విజయ్‌కుమార్‌కు సన్మానం

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ పశువైద్యులు డాక్టర్ బండి వార్ విజయ్ కుమార్ సేవలు ప్రశంసనీయమని గొర్రెలు మేపకం పెంపకం దారులు కొనియా డారు. మంగళవారం ఆయనను శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశు వైద్యుడు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పశువులకు ఎలాంటి హాని జరిగిన సమాచారం ఇచ్చిన వెంటనే చికిత్స నిమిత్తం పరిగెత్తి వస్తారని ఇలాంటి పశు వైద్యులు మండలంలో విధులు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా పశువైద్యులు మాట్లాడుతూ గొర్రెలకు మేకలకు అందించే నట్టల నివారణ చక్కటి కార్యక్రమాన్ని పెంపకం దారులు సద్వినియోగం పరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మద్నూర్ మండలంలోని కొడిచెర గ్రామంలో గొర్రెలకు మేకలకు నట్టల నివారణ మందు కార్యక్రమాన్ని ఆ గ్రామ సర్పంచ్ సంతోష్ పటేల్ ఉప సర్పంచ్ వీరభద్ర ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు నాగేష్ గ్రామ పెద్దలు పశువైద్య సిబ్బంది గొర్రెలు మేకలు పెంపకం దారులు పాల్గొన్నారు.

టీడీపీని బలోపేతం చేస్తాం


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

టిడిపి ప్రభుత్వం హయాంలో చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రతి గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కలిగించి పార్టీని బలోపేతం చేస్తామని తెలుగుదేశం పార్టీ ఎల్లారెడ్డి కోఆర్డినేటర్ ముడేగాం మహేష్ అన్నారు. మంగళవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోనీ కిరాణా వర్తక సంఘంలో కార్యకర్తలతో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే ప్రస్తుతం కొనసాగుతున్నాయని ప్రజల సంక్షేమం గురించి చంద్రబాబు నాయుడు అనేక రకాలైన ఉపయోగపడే పథకాలను ప్రవేశపెట్టాడని కొందరు కావాలని ఆంధ్ర ప్రాంతానికి చెందిన తెలుగుదేశం పార్టీ అని అసత్య ప్రచారం చేస్తున్నారని వాటిని తిప్పి కొట్టాలని అన్నారు. కార్యక్రమంలో తాడ్వాయి మండల అధ్యక్షుడు బాలకిషన్, సదాశివనగర్ మండల అధ్యక్షుడు జూకంటి రవీందర్‌రెడ్డి, గాంధారి మండల అధ్యక్షుడు గోపాల్, ఎల్లారెడ్డి నారాయణ, రామారెడ్డి లింగం, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎయిడెడ్ ఉపాధ్యాయుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి



నవతెలంగాణ-బోధన్

ఎయిడెడ్ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు గత మూడు నెలలుగా ప్రభుత్వం వేతనాలు చెల్లించలేదని కావున ప్రభుత్వం తక్షణమే బకాయి వేతనాలు విడుదల చేయాలని ఉపాధ్యాయ సంఘం ప్రతినిధి పి కేశవ్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం యూఎస్‌పీసీ ఉపాధ్యాయుల సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని ఎమ్మెల్సీ నర్సిరెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల , ఉద్యోగుల జీతాలు తక్షణమే చెల్లించాలని , అలాగే తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నరేందర్, రాజేశ్వర్, సురేందర్, సాయిబాబా, శ్రీనివాస్ రావ్, రవి పాల్గొన్నారు.

విద్యార్థి మృతికి సంతాపం

నవతెలంగాణ-మోర్తాడ్

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న గణేష్ కమ్మర్పల్లి నుండి కళాశాలకు వస్తున్న సమయంలో రోడ్డు ప్రమాదం లో మృతి చెందగా కళాశాల విద్యార్థులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర్ మాట్లాడుతూ విద్యార్థులు బైక్‌పై అతివేగంగా వెళ్లకూడదని, బైక్ పై వెళ్తున్నప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. చివరి ఎగ్జామ్ కు హాజరవుతున్న క్రమంలో గణేష్, సాయి కృష్ణ ఇద్దరు వేగంగా వాహనం నడుపుతూ అదుపుతప్పి ప్రమాదానికి గురి కావడంతో గణేష్ అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. వేసవిలో విద్యార్థులు కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్ లాంటివి నేర్చుకొని పైచదువులకు ప్రిపేర్ కావాలని అన్నారు.

ఏకకాలంలో రుణమాఫీ చేయాలి

- మహాజన సభలో రైతుల ఏకగ్రీవ తీర్మానం
- ఎల్టి బకాయిలు చెల్లించి సంఘ అభివృద్ధికి సహకరించండి
- చైర్మెన్ మల్లికార్జున్



డిచ్‌పల్లి : మాట్లాడుతున్న చైర్మన్



ధర్పల్లిలో..

నవతెలంగాణ-డిచ్‌పల్లి/ధర్పల్లి /బోధన్

గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన విధంగానే లక్ష రూపాయల లోపు ఉన్న వ్యవసాయ రుణమాఫీని వెంటనే ఏకకాలంలో విడుదల చేయాలని, వరి ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, హమలీల డబ్బులు వెంటనే రైతులకు ఇవ్వాలని మహాజన సభలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. మండలంలోని ఖిల్లా డిచ్ పల్లి సహకార సొసైటిలో మహాజన సభ సహకార సొసైటీ చైర్మన్ గజవాడ జైపాల్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ గజవాడ జైపాల్ మాట్లాడుతూ.. రైతులు మధ్య దళారులను ఆశ్రయించి నష్ట పోవద్దని అన్నారు. వచ్చే నేల నుండి వరి ధాన్యం కొనుగోలు చేపడతామని రైతులందరూ సొసైటీకి, హమాలీలకు సహకరించి కొనుగోలు కేంద్రాలకే వరి ధాన్యాన్ని తీసుకొని వచ్చి మద్దతు ధరను పొందాలని చైర్మన్ సూచించారు. సహకార సొసైటీలో అవినీతి లేకుండా పారదర్శకంగా ఉంటూ జిల్లాలోని మొదటి స్థానంలో వచ్చే విధంగా పాలకవర్గం కృషి చేస్తుందన్నారు. ఇప్పటికే సొసైటీ ఆధ్వర్యంలో అయా గ్రామాలలో గోదాముల నిర్మాణాలను చేపట్టామన్నారు. అనంతరం సహకార సొసైటీ సీఈవో కిషన్ లావాదేవీల వివరాలను మహాజన సభ దృష్టికి తీసుకుని వచ్చి ఆమోదం పొందారు. మధ్య దళారులను రైతులు ఆశ్రయించి నష్ట పోవద్దని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం రాధాకృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ కుమ్మరి చిన్న గంగారాం, భూసచిన్న నర్సింలు, బాలమల్లు సాయిలు, దాసరి రమేష్, తేనెటి రాజవ్వ, చెప్యాల సాయమ్మ లంబని హరిచంద్, పడిగెల గంగారెడ్డి, ఏలేటి సతీష్ రెడ్డి, అకౌంటెంట్ ఒస సాయిలు, సొసైటీ పరిధిలోని రైతులు, డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ధర్పల్లి :రైతులు తీసుకున్న ఎల్ టి బకాయిలు సకాలంలో కట్టి సంఘ బలోపేతానికి కృషిచేయాలని చైర్మన్ మల్లికార్జున్ అన్నారు. మండలకేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో మంగళవారం చైర్మెన్ అధ్యక్షతన మహాజన సభ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ నల్ల సారిక హన్మంత్ రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా కార్యదర్శి సంఘ జమ ఖర్చుల వివరాలను సభ్యులకు చదివి వినిపించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ రైతాంగానికి సమయానికి యూరియా, విత్తనాలు అందించడం జరుగుతుందని అన్నారు. అనంతరం చైర్మెన్ మల్లికార్జున్ మాట్లాడుతూ సొసైటీకి ఏ చిన్న సమస్య వచ్చిన రూరల్ ఎమ్మెల్యే సహకారంతో క్షణాల్లో పరిష్కారం అవుతున్నాయని అన్నారు. రైతులు అడిగిన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఎన్నికల సమయంలో రెండు మూడు గ్రామాలకు చెందిన ఓటర్లు ఒక డైరెక్టర్ పరిధిలోకి వస్తున్నారని, అలా కాకుండా ఏ గ్రామానికి చెందిన ఓటర్లకు అదే గ్రామానికి చెందిన డైరెక్టర్ ఉండేవిధంగా కార్యాచరణ చేపట్టాలని కోరారు. సభ్యుల కోరిక మేరకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామని అన్నారు. సంవత్సరాలుగా రుణాలు కట్టని వారిని వదిలి కొద్దిపాటి రుణాల బకాయిదారులను ఇబ్బందులు పెడుతున్నారని, బడాబాబులకు ఒక న్యాయం చిన్న రైతులకు ఒక న్యాయమా అని అన్నారు. మొండి బకాయిలను వసూలు చేసి చిన్న రైతులకు తిరిగి రుణాలు అందించాలని సభ్యులు సభదృష్టికి తెచ్చారు. లేకుంటే మొండి బకాయి దారుల జాబితాను గ్రామపంచాయతీల్లో అతికించాలని సూచించారు. మండలంలోని దుబ్బాక రైతులకు అక్కడి సిబ్బంది గోవర్ధన్ సకాలంలో రైతులకు యూరియా అందించకుండా సుమారు 3 లోడ్ల చెడిపోయిన యూరియాను రైతులకు బలవంతంగా అంటగట్టారని, దీంతో నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. దుబ్బాక గోదాంకు పహారి నిర్మించాలని సూచించారు. పలు తీర్మానాలు చేసి పైఅధికారులకు పంపిస్తామని చైర్మన్ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆర్మూర్ పెద్ద బల్ రాజ్, వైస్ చైర్మన్ గున్నయ్య, డైరెక్టర్లు సభవత్ శ్రీనివాస్ నాయక్, బాలు నాయక్, పెండ ప్రేమలత, సాలేహ బేగం, విట్టల్, రమేష్, మహేందర్, నర్సాగౌడ్, నౌసి, రైతులు పాల్గొన్నారు.

బోధన్: సాలూర మండలంలోని హున్స గ్రామంలో మంగళవారం సొసైటీ చైర్మన్ రవి అధ్యక్షతన మహాజన సభ నిర్వహించారు. ఈ సంధర్భంగ ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీ నివెంటనే అమలు చేయాలని, పొద్దుతిరుగుడు , మొక్కజొన్న పంటల కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని అన్నారు. కొత్త సభ్యత్వాలను ప్రోత్సాహించి సంఘ అభివృద్ధికి పాటు పడాలని, సొసైటీ ఆఫీస్ బిల్డింగ్ రిపేర్, కాంపౌండ్ వాల్ నిర్మాణం, మంధర్నా లో నూతన గోడౌన్ నిర్మాణానికి ఏకగ్రీవంగా తీర్మానించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వినోద్ బాబా, ఎంపీటీసీ శివకుమార్, హున్సా, మంధర్నా, ఖజాపూర్ గ్రామాల సర్పంచులు, చీల గంగా మణి, గంగారాం, రావుబా గంగాధర్, చింతం నాగయ్య, సంఘ పాలక వర్గ సభ్యులు, సంఘ కార్యదర్శి ముద్ద హన్మంతరావు పాల్గొన్నారు.

పరీక్ష అట్టలు పంపిణీ

నవతెలంగాణ-(వేల్పూర్)ఆర్మూర్

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న 113 మంది విద్యార్థులకు వేల్పూర్ వాస్తవ్యులు ప్రముఖ ఫిజియోథెరపీ వైద్యులు డాక్టర్ భీమరాజు మంగళవారం విద్యార్థులకు దాదాపు 7వేల రూపాయలు విలువ చేసే పరీక్ష అట్టలను విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజన్న మాట్లాడుతూ వారి సేవలను కొనియాడి వారిని అభినందించారు. ప్రతి సంవత్సరం వారు పాఠశాల విద్యార్థులకు చేస్తున్న సహాయ సహకారాలను గుర్తు చేసుకుంటూ వారిని అభినందించారు. పీఆర్‌టీయూ మండల అధ్యక్షులు గంట అశోక్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం డాక్టర్ రాజు 10వ తరగతి విద్యార్థులకు పరీక్షల కాలంలో చల్లని మంచినీరు, జామెట్రీ బాక్సులు, పెన్నులు, స్కేల్స్ పరీక్ష అట్టలు అందజేయడం ఎంతైనా అభినందనీయమని అన్నారు. పరీక్ష అట్టలు అందజేసిన డాక్టర్ భీమరాజు నాన్న బీమా మాణిక్యంను ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్, దేవానందం, శైలజ, అనిత రాణి, మేరి, నర్సయ్య రవి, శాజియా తదితరులు పాల్గొన్నారు.

జిల్లా జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయండి

అఖిలభారత రైతుకూలి సంఘం

నవతెలంగాణ-ఆర్మూర్

వచ్చేనెల 2న జరిగే ఏఐకేఎంఎస్ జిల్లా జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య రైతు కూలీలను కోరారు. పట్టణంలోని మామిడిపల్లిలో పాత్రికేయుల సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు లేనిది రాజ్యం లేదంటూ ఊక దంపుడు ఉపన్యాసాలు ఇస్తున్న కేంద్ర, రాష్ట్ర పాలకులు వ్యవసాయ వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నారని ఆయన అన్నారు. పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, ఎర్ర జొన్న రైతుల బకాయిలు చెల్లించాలని, ఆర్మూరులో పసుపు పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయాలని, ఎన్ఎస్ఎఫ్ చెక్కర ఫ్యాక్టరీ తెరిపించాలని, పెంచిన కరెంటు చార్జీలను రద్దు చేయాలని అనేక సమస్యలపై పోరాడిన అఖిలభారత రైతుకుల సంఘం నేడు కౌన్సిల్ సమావేశాలను నిర్వహించుకుంటుందని ఆయన తెలిపారు. మోడీ ప్రభుత్వం విద్యుత్ సవరణ బిల్లు పేరుతో రైతుల మోటార్లకు మీటర్లు బిగించి, రైతులపై భారం మోపే కుట్రను చేస్తోందని ఆయన తెలిపారు. కెసిఆర్ ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులకు ఇచ్చే సబ్సిడీ లను రద్దుచేసి, ధరణి పేరుతో అనేక అవకతవకలకు పాల్పడుతోందని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న భూములను పేదలకు పంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఎంఎస్పి మద్దతు ధరల గ్యారెంటీ చట్టాన్ని పార్లమెంటులో అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో డివిజన్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు బాబురావు, మార్క్స్ నాయకులు శివరాజు,గంగారాం, సాయన్న, పరస చరణ్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం



రోడ్డుపనులు ప్రారంభిస్తున్న సర్పంచ్, ఎంపీటీసి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని బషీరాబాద్ గ్రామంలో ఇందిరమ్మ కాలనీలో రూ. 30 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్ల పనులను సర్పంచ్ సక్కరం అశోక్, ఎంపీటీసీ సభ్యురాలు తోట జ్యోతి మనోహర్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ కాలనీలో మట్టిరోడ్లతో ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సిమెంట్ రోడ్లతో కాలనీ ప్రజల కష్టాలు తీరుతాయి అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ విక్రమ్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల కన్వీనర్ బోడ దేవేందర్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మహేష్, వార్డు సభ్యులు సాగర్, ఎర్రవ్వ, నాయకులు రాజు, బందెల రాజు, సక్కారం నారాయణ, ఎన్. రమేష్, ఎస్. శ్రీనివాస్, జి. రాజు, ఎన్. ప్రశాంత్, ఏ. శ్రీనివాస్, జగన్, బిఎన్. మోహన్, నర్సయ్య, భాశెట్టి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి

- ఇంటర్ ఫస్ట్‌ఇయర్ చివరి పరీక్ష రాసేందుకు వెళ్తుండగా ఘటన



విద్యార్థి మృతదేహం

నవతెలంగాణ-మోర్తాడ్

ఇంటర్ ఫస్ట్‌ఇయర్‌లో చివరి పరీక్ష రాసేందుకు ఉత్సాహంగా వెళ్తున్న విద్యార్థి రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. ఈ ఘటన మోర్తాడ్ మండలం బడ్డం వాడ క్రాసింగ్ వద్ద జాతీయ రహదారి 63పై మంగళ వారం చోటుచేసుకుంది. ఎస్ఐ ముత్యం రాజ్ వివరాల ప్రకారం.. కమ్మర్ పల్లి గాంధీనగర్‌కు చెందిన గంధం గణేష్ (17) మోర్తాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ సీఈసీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. మంగళవారం చివరి పరీక్ష రాసేందుకు తన స్నేహితుడిత శివకృష్ణతో కలిసి వెళ్తుండగా.. బైక్ అదుపుతప్పి పంట పొలాల్లోకిదూసుకెళ్లింది. అక్కడ ఉన్న కిలోమీటర్ రాయికి బలంగా ఢీకొనడంతో గణేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఆయన స్నేహితుడు శివకృష్ణకు స్వల్ప గాయాలయ్యాయి.

నాడు తండ్రి, నేడు కొడుకు..

గాంధీనగర్‌లో విషాదం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మోర్తాడ్ మండల కేంద్రంలో మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో కమ్మర్ పల్లి మండల కేంద్రంలోని గాంధీనగర్‌కు చెందిన విద్యార్థి గంధం గణేష్(17) మృతితో కాలనీలో విషాదం నెలకొంది. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న గణేష్ తన తోటి విద్యార్థి, స్నేహితుడైన సిత్తారి శివకుమార్‌తో కలిసి మోర్తాడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సిఇసి చివరి పరీక్ష రాయడానికి వెళ్తుండగా బైక్ అదుపుతప్పిన ఘటనలో గణేశ్ అక్కడికక్కడే మృతిచెందడంతో గాంధీనగర్‌లో విషాద చాయలు అలుముకున్నాయి. మృతుడికి తల్లి రాజమణి, సోదరుడు రమేష్ ఉన్నారు. తల్లి కూలి పని చేసుకుంటూ చిన్న కొడుకు అయిన గణేష్ ను చదివిస్తుండగా, పెద్ద కొడుకు రమేష్ పాత ఇనుప సామానుకొని కొనుగోలు చేసే వ్యాపారం చేస్తూ కుటుంబానికి చేదోడువాదొడుగా ఉంటున్నాడు. మృతుని తండ్రి కూడా గతంలో రోడ్డు ప్రమాదంలోనే మృతి చెందాడు. తండ్రి, కొడుకు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం ఆ కుటుంబంలో తీరని విషాదాన్ని మిగిల్చింది. మృతుడు గణేష్ అంత్యక్రియలు కుటుంబ సభ్యుల అశ్రు న్యాయనాల మధ్య పూర్తయ్యాయి.

ఆరోగ్య మహిళ కార్యక్రమం తనిఖీ



నవతెలంగాణ-ఆర్మూర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా, నూతనంగా ప్రారంభించిన ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని మహిళలందరూ సద్వినియోగ పరుచు కోవాలని జిల్లా అదనపు కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. మంగళవారం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఆరోగ్య మహిళా ప్రోగ్రాంను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..18 సంవత్సరాలు పైబడిన మహిళలలో వచ్చే ఆరోగ్య సమస్యలకోసం ప్రతి మంగళవారం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతివారం సుమారు 46 మంది మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులను వైద్య సిబ్బంది అందజేస్తారన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ రమేష్ ,డాక్టర్ మానస , ఆరోగ్యాధికారులు సాయి, చంద్రశేఖర్ , అనురాధ, పట్టణ ఆరోగ్య కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి ఇన్టో ఒలంపియాడ్ పరీక్షల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఇటీవల విడుదల చేసిన జాతీయస్థాయి ఇన్టో ఒలింపియాడ్ పరీక్షల్లో శ్రీ చైతన్య వినాయక్ నగర్ బ్రాంచ్ విద్యార్థులు సత్తా చాటారని ప్రిన్సిపాల్ కే. ఎలీషా మంగళవారం తెలిపారు. జాతీయ స్థాయిలో మూడవ స్థానంలో బి.అనన్య, ఐదవ స్థానంలో బి.హన్సిక, వివిధ తరగతులకు చెందిన 35 మందికి గోల్డ్ మెడల్, మెరిట్, కన్సోలేషన్ సర్టిఫికెట్లతోపాటు అనేక బహుమతులు గెలుపొందరాని ఆయన తెలిపారు. ఈ ఘనత సాధించిన విద్యార్థులను శ్రీ చైతన్య పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్‌రావు, డైరెక్టర్ శ్రీ విద్య , డిజియం లక్ష్మన్ రావు అభినందించారు.

వాతావరణ మార్పుతోనే వరికి తెగుళ్లు : ఏవో

- వెంటనే నివారణ చర్యలు చేపట్టాలి



నందిపేట్‌లో

నవతెలంగాణ-నందిపేట్

ప్రస్తుతం వాతావరణంలో వస్తున్న మార్పుల వలన వరిపైరులో అనేక రకాల తెగుళ్ల ఆశించడంతో దిగుబడులు దెబ్బతింటున్నాయని మండల వ్యవసాయాదికారిని జోస్నా భవాని అన్నారు.మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో ఆమె పర్యటించారు. ప్రధానంగా వరిపంటలో మెడవిరుపు తెగుళ్ల అధికంగా ఉన్నాయన్నారు.అధిక మొత్తంలో నత్రజని ఎరువులు వాడడం, ఒకే రకమైన మందులను ఎక్కువ సార్లు పిచికారీ చేయడంతో ఈ సమస్య వరి పైరులో ఎక్కువగా ఉందన్నారు. వరి పంటలో కలుపుమొక్కలు ఉన్న మెడవిరుపు రోగం ఎక్కువగా సోకుతుందన్నారు. దీని నివారణకు లీటరు నీటిలో ఐసోపోతయోలిన్ 1.5 ఎం ఎల్ లేదా ట్రైస క్లోజల్ తో పాటు మాంగోజేబ్ ఎకరానికి 500 గ్రాములు పిచికారి చేయాలని లేదా హెక్సాకోనజల్‌తోపాటు (జైనేబ్) ఎకరానికి 500 గ్రాములను కలిపి సాయంత్రం పిచికారీ చేయాలని తెలిపారు. గట్ల పై ఉన్న కలుపు మొక్కలకు కూడా పిచికారీ చేయడంతో ఈ శీలింద్ర నాశిని వ్యాప్తి చెందకుండా అరికట్టవచ్చన్నారు.

ధర్పల్లి :పంటకు తెగుళ్ల పట్టడానికి వాతావరణ పరిస్థితులు కారణమని మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ కుమార్ అన్నారు. ధర్పల్లి, రేకులపల్లి, దుబ్బాక గ్రామాల్లో సహాయక సిబ్బందితో పర్యటించి పంటలను పరిశీలించారు. రైతులకు పలు సూచనలు ఇచ్చారు. వేడిమి, అప్పుడే చల్లని వాతావరణ మార్పులవల్ల అగ్గి తెగులుకు అనుకూలంగా మారిందన్నారు. ప్రస్తుత వరిగింజ గట్టి పడే స్థితి నుండి కోతకు వచ్చే స్థాయిలో ఉందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వరికి నెక్ బ్లాస్ట్, నోడ్ బ్లాస్ట్ లేదా మెడవిరుపు, కొంకిగోగం వ్యాప్తి చెందుతుందని తెలిపారు. దీనికి నివారణగా ట్రైసైక్లోజోల్ లేదా కాసుగా మైసిన్ పిచికారీ చెయ్యాలని రైతులకు సూచించారు. కార్యక్రమములో ధర్పల్లి సొసైటీ చైర్మెన్, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులు చిత్రకళలో రాణించాలి

- ఆర్డీఓ రాజేశ్వర్
- పాఠశాలలో ఆర్ట్ ఎగ్జిబిషన్ ఏర్పాటు



ఆర్డీఓను సన్మానిస్తున్న చిత్రకళ బోధకులు



ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న ఆర్డీవో

నవతెలంగాణ-బోధన్

విద్యార్థులు చదువుతోపాటు చిత్రకళలో సైతం రాణించి భవిష్యత్తులో రాజా రవివర్మ లాంటి గొప్ప చిత్రకారులుగా ఎదగాలని బోధన్ ఆర్డీవో రాజేశ్వర్ అన్నారు. మంగళవారం బోధన పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జెసి) రాకాసిపేట్ పాఠశాల విద్యార్థులు నిర్వహించిన ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించి ఆయన విద్యార్థులు గీసిన చిత్రాలను తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిత్రకళకు ఎప్పుడైనా సరే మంచి ఆదరణ ఉందని, ఒక మాటతో చెప్పలేని భావాన్ని ఒక చిత్రంతో చూపించవచ్చని అన్నారు. విద్యార్థులు చిత్రకారులుగా, పెయింటింగ్ కళాకారులుగా ఎదిగితే భవిష్యత్తులో మంచి ఉపాధి అవకాశాలు పొందవచ్చని అన్నారు. అలాగే వేసవి సెలవుల్లో విద్యార్థులు ఉచిత డ్రాయింగ్ శిక్షణకు హాజరైతే తరగతులు ఏర్పాటు చేసి తన వంతు సహకారం అందిస్తానని సూచించారు. బోధన్ ప్రెస్ క్లబ్ ప్రతినిధులు సమ్మర్ లో ఉచిత డ్రాయింగ్ శిక్షణ తరగతులకు నిర్వహించడానికి ముందుకు వస్తే తన వంతుగా చేయూతనందిస్తానని పేర్కొన్నారు. అనంతరం ఉపాధ్యాయులు ఆర్డిఓ రాజేశ్వర్ ను ఘనంగా సన్మానించి మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం పెయింటింగ్‌ను బహుకరించారు. అనంతరం చిత్రకళ బోధకులు లింబారి లక్ష్మణ్‌కు ప్రెస్ క్లబ్ ప్రతినిధులు వినాయక రాజ్ , గంగులు పూల మొక్కను అందికి అభినందించారు. కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఈశ్వర్ , ఉపాధ్యాయులు నగేష్ బాబు, శ్రీనివాస్, రాజేశ్వర్, గుణేశ్వర్, శైలేష్, జమీల్, జావిద్, రాచప్ప, పద్మావతి, మైత్రేయి, సునీత్ కుమార్, చిత్రకళ బోధకులు లింబూరు లక్ష్మణ్ పాల్గొన్నారు.

ధాత్రి సాహితి సాంస్కృతిక సంస్థ సేవలు అభినందనీయం

- నిజామాబాద్ జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ

నవతెలంగాణ-కంఠేశ్వర్

ధాత్రి సాహితీ సాంస్కృతిక సంస్థ సేవలు అభినందనీయమని నిజామాబాద్ జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ అన్నారు. కరోనా సమయంలో సేవాకార్యక్రమాలు నిర్వహించిన వివిధ సేవాసంస్థల ప్రతినిధులకి ధాత్రి విశిష్ట సేవా రత్న పురస్కారాలను అందచేయడం అభినంద నీయమని రవాణా శాఖ అధికారి వెంకట రమణ అన్నారు . ధాత్రి సాహితీ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో గౌతమి డిగ్రీ కళాశాలలో ధాత్రి విశిష్ట సేవారత్న పురస్కారాల -2022 పేరిట కరోనా సమయంలో సామాజిక సేవలందించిన స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులకు నగదు పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముందుగా ఆ సంస్థ అధ్యక్షురాలు సంస్థ నిర్వహించే కార్యక్రమాలను అతిథులకు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నిజామాబాద్ జిల్లా రవాణా శాఖ అధికారి వెంకట రమణ మాట్లాడుతూ ధాత్రి సాహితీ సాంస్కృతిక సంస్థ ద్వారా చేస్తున్న కార్యక్రమాలు అందరికి స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. నేటి యువత సేవా కార్యక్రమాల్లో ముందుండాలని పిలుప నిచ్చారు. విశిష్ట అతిథులుగా విచ్చేసిన జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిరా మాట్లాడుతు నిరంతరం సమాజానికి ఏదైనా చేయాలనే తపనతో మల్లవరపు విజయ చేస్తున్న సాహిత్య సామాజిక సేవా కార్యక్రమాలు స్ఫూర్తి దాయకమని కొనియాడారు.అనంతరం నగదు మరియు పురస్కారాలను ప్రదానం చేశారు. ముత్యం నరేష్ (ఇందల్వాయి), వినయ్ (ఫుడ్ బ్యాంక్), రమణాచారి(శ్రీలక్ష్మి చేయుత), శ్రీరామ్ నవీన్ చారి(మన ఊరు మన భాద్యత వెల్ఫేర్ సొసైటీ), డాక్టర్ మద్దుకూరి సాయిబాబ (ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ), పి.నర్సింగ్ రావ్ (పోలిస్ డిపార్ట్మెంట్)కు పురస్కారాలు అందించారు. కార్యక్రమంలో సభాధ్యక్షులు షహీద్మియ, గౌతమి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అనిల్ కుమార్ తోగర్ల సురేష్ ఆ కళాశాల విద్యార్థులు ధాత్రి సాహితీ సాంస్కృతిక సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు

ముత్యం నరేష్ కు 'ధాత్రి విశిష్ట సేవారత్న' పురస్కారం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ధాత్రి విశిష్ట సేవారత్న" పురస్కార గ్రహీత ఇందల్‌వాయికి చెందిన ముత్యం నరేష్ అందుకున్నారు. ధాత్రి రాష్టస్థాయి సాహితి సాంస్కృతిక సంస్థ-2022 ద్వార "ధాత్రి విశిష్ట సేవారత్న" పురస్కారాలను మంగళవారం జిల్లా కేంద్రంలోని ఒక డిగ్రీ కళాశాల లో ప్రదానం చేసినట్లు ఆయన తెలిపారు.

బీఆర్ఎస్ పార్టీ సభ్యుల కుటుంబాలకు బీమా భరోసా

ఆర్టీసీ చైర్మన్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

బీఆర్ఎస్ పార్టీ సభ్యుల కుటుంబాలకు'బీమా'భరోసా కల్పించామని, ప్రతి కార్యకర్త ను కంటికి రెప్పలా కాపాడుకుంటామని, ఎవరు ఇలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. మండల కేంద్రంలోని నడ్పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గాంధీనగర్ కాలనీకి చెందిన షేక్ బాబు ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం పొంది ఉండడంతో భీమ భరోసా నుండి మంజూరైన రెండు లక్షల బీఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును షేక్ బాబు కుటుంబ సభ్యులకు మంగళవారం హైదరాబాద్లోని ఎమ్మెల్యే నివాసం గృహంలో రాష్ట్ర ఆర్టీసీ కార్పొరేషన్ చైర్మన్, నిజామాబాద్ రూరల్ బాజిరెడ్డి గోవర్ధన్ అందజేశారు.

గురడికాపు సంఘ భవనానికి రూ.10 లక్షలు మంజూరు



నిధుల మంజూరు పత్రం అందజేస్తున ఎమ్మెల్యే

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని కొలిప్యాక గురుడి కాపు సంఘ భవనానికి పది లక్షల ఎస్‌డిఎఫ్ నిధుల నుండి మంజూరు పత్రాన్ని రూరల్ ఎమ్మెల్యే రాష్ట్ర ఆర్టిసి చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ నివాసంలో అందజేశారని మండల రైతుబంధు అధ్యక్షుడు దీకొండ శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ వైస్ చైర్మన్, జిల్లా ఆర్థిక, జిల్లా ప్రణాళిక సంఘ సభ్యులు బాజిరెడ్డి జగన్, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు డికొండ శ్రీనివాస్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు డిష్ బాలయ్య గ్రామ రైతు బంధు అధ్యక్షులు మోహన్ రెడ్డి, ఎక్స్ సొసైటీ చైర్మన్ ఇట్టెడి గణేష్, దాసరి గంగారెడ్డి సంఘ సభ్యులు సంతోష్, సారీన్, దత్తు రెడ్డి గంగారెడ్డి , తిరుపతి పాల్గొన్నారు.

న్యూట్రీషియన్ కిట్స్‌తో రోగ నిరోధక శక్తి

● ఎంపిపి రమేష్ నాయక్
నవతెలంగాణ-డిచ్‌పల్లి/మోపాల్

న్యూట్రీషియన్ కిట్స్‌తో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని ఎంపిపి బాదావత్ రమేష్ నాయక్, డిపార్ట్మెంట్ ఆయుష్ విభాగం సీనియర్ వైద్యులు లక్ష్మణ్ రావు సూచించారు. ఇందల్‌వాయి మండలకేంద్రంలోని తిర్మన్ పల్లి గ్రామంలోని కస్తూర్బా పాఠశాలలో విద్యార్థినిలకు ప్రభుత్వ వైద్య శాఖ ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థినిలకు అవగాహన కల్పించి కిట్లను పంపిణీ చేశారు. వెల్‌నెస్ కిట్లు, ఆయుష్ కిట్ల ద్వారా పదవ తరగతి విద్యార్థులకు మానసిక ఒత్తిడి తగ్గుతుందని, ఎముకల బలం పెరుగుతుందని, ఆకలి పెంచుతుందని పరీక్షలు సమర్థవంతంగా రాస్తారని పేర్కొన్నారు. కిట్ల ద్వారా విద్యార్థుల జ్ఞాపకశక్తి కూడా పెరుగుతుందని, విద్యార్థులకు రాగి లడ్డులను అందజేస్తున్నామని ఆయుష్ మెడికల్ ఆఫీసర్ లక్ష్మణ్ రావు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి బుసని అంజయ్య, ఫార్మాసిస్ట్ ఉమ ప్రసాద్, ఇందల్ వాయి ఆయుష్ సిబ్బంది విఠల్ నాయక్, తిర్మన్ పల్లి ఎంపిటిసి చింతల దాస్, కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రత్యేక అధికారిని వర్ష బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు బీరీష్ శెట్టి, సీనియర్ నాయకులు అరటి రఘు, సిబ్బంది చంద్రకళ, మల్లేశ్వరి, అపర్ణ, సాయి నంద, లత, శారద, తదితరులు పాల్గొన్నారు.


డిచ్‌పల్లి : న్యూట్రీషియన్ కిట్లు అందజేస్తున్న వైద్యులు

మోపాల్: మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు న్యూట్రిషన్ కిట్స్, ఆయుష్ ఆరోగ్య కరదీపిక రాగి లడ్డులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయుష్ విభాగం డాక్టర్ లక్ష్మణ్ రావు మాట్లాడుతూ..పౌష్టికాహారం గురించి అవగాహన కల్పించారు. పదవ తరగతి విద్యార్థులకు ఆరోగ్య పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం స్పెషల్ ఆఫీసర్ త్రివేణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆయుష్ హెల్త్ న్యూట్రిషన్ కిట్స్ పంపిణీ కార్యక్రమం పేద విద్యార్థులకు ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ క్యాతం రవి, ఉపసర్పంచ్ రవికుమార్, వార్డ్ మెంబర్ నవీన్, ఫార్మాసిస్ట్ ఉమా ప్రసాద్, దుర్గయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


మోపాల్‌లో..

కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-(వేల్పూర్)ఆర్మూర్

మండలంలోని జాన్కంపేట గ్రామంలో మంగళవారం ఇద్దరు లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను సర్పంచ్ సౌడ ప్రేమలత, ఉప సర్పంచ్ రమేష్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి హయాంలో బడుగు, బలహీన, పేద ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటిసి చందన్, మాజీ ఎంపీటీసీ సత్యం రెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు శోభన్ రెడ్డి, కార్యదర్శి మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

వాహనాలు తనిఖీ

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఎదుట మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రూప్ సింగ్ వాహనాలను తనిఖీ చేసి సీజ్ చేశారు. మార్చి నెల కావడంతో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వాహనాలకు ఆర్సీతోపాటు, లైసెన్స్ తదితర ధ్రువీకరణ పత్రాలను తనిఖీ చేశారు. ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలను సీజ్ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

రజత పతక విజేతకు సన్మానం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ కిక్ బాక్సింగ్ ఉమెన్స్ టోర్నమెంట్ -2023 లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రజత పతకం సాధించిన పవార్ ఉమ బి.ఏ. ద్వితీయ సంవత్సరం ను మంగళవారం యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ డి. రవిందర్ గుప్తా, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ బి. విద్యావర్ధిని ఘనంగా సన్మానించారు. గిరిజ్ కళాశాలలో బీఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్న పవార్ ఉమ, టోర్నమెంట్ - మార్చి 20 నుండి 22 వరకు ఉత్తరప్రదేశ్ లోని వీర్ బహదూర్‌సింగ్ పూర్వాంచల్ యూనివర్సిటీలో జరిగింది. పవార్ ఉమ 50 కిలోల విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రజత పతకం సాధించి తెలంగాణ యూనివర్సిటీ కీర్తి పెంపొందించడం అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని ప్రశంసిస్తూ అభినందించారు. యూనివర్సిటీ చరిత్రలోనే మొట్ట మొదటి పతకం సాధించినందుకు చాలా గర్వంగా ఉందని, ఇంకా అనేక పతకాలు సాధించాలని వర్సిటీ క్రీడా విభాగం డైరెక్టర్ స్పోర్ట్స్, గేమ్స్ టి. సంపత్ అభినందించారు. కార్యక్రమంలో కోచ్ పి. శ్రీనివాస్ గిరిజ్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్. బి. బాలమని వర్సిటి క్రీడా విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ (సి) డాక్టర్. బి. ఆర్ నేత, కిక్ బాక్సింగ్ క్రీడా కారులు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌కు సన్మానం

నవతెలంగాణ-ఆర్మూర్

మండల స్థాయిలో జాతీయ పంచాయతీ అవార్డులు పొందిన ఆలూర్ సర్పంచ్ కళ్లెం మోహన్ రెడ్డిని మంగళవారం మండల సర్పంచుల ఫోరం ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో సన్మానించారు. కార్యక్రమంలో రాంపూర్, గోవింద్ పెట్, కొనాపూర్, దేగాం, మిర్దపల్లి, పిప్రి గ్రామాల సర్పంచులు బంటు దయానంద్, బండమీది జమున గంగాధర్ ,సరోజ గంగారెడ్డి, మధువర్మ, ఆశాపురం దేవి శ్రీనివాస్ రెడ్డి ,ఇందూరు సాయన్న, సట్టపల్లి సవిత గణేష్ పాల్గొన్నారు.


సర్పంచ్‌ను సనఆనమిస్తున్న మండల సర్పంచులు

3 నుంచి ఉచిత ఎంసెట్ కోచింగ్

నవతెలంగాణ-ఆర్మూర్

టీఎస్ ఎంసెట్ 2023 రాయబోయే విద్యార్థులకు పట్టణంలోని క్షత్రియ జూనియర్ కాలేజ్ నందు ఉచిత కోచింగ్ ఇవ్వబడునని క్షత్రియ విద్యా సంస్థల చైర్మన్ అల్జాపూర్ శ్రీనివాస్, కోశాధికారి గంగాధర్, కళాశాల సెక్రటరీ దేవేందర్ మంగళవారం తెలిపారు. ఏప్రిల్ 3నుండి ఫ్రీ కోచింగ్ ప్రారంభం అవుతుందని, ఈ సదవకాశం విద్యార్థులు సద్వినియోగపర్చుకోవాలని పేర్కొన్నారు. మరింత సమాచారంకోసం ఈ నెంబర్లకు సంప్రదించాలని 7780238595, 9490509688, 9059892289 వారు తెలిపారు.

గౌరమ్మ మరణం పార్టీకి తీరని లోటు

నవతెలంగాణ-ఆర్మూర్

సీపీఐఎంఎల్ ప్రజాపంథా, ఐఎఫ్‌టీయూ నాయకులు కామ్రేడ్ అరవింద్ తల్లి ఇటీవల అమరులు అయ్యారు. దశాబ్ద కాలంగా ఆర్మూర్‌లో ఉద్యమానికి తోడు నిలిచిన గౌరమ్మ చనిపోవడం కుటుంబానికి, పార్టీకి తీరని లోటని నాయకులు అన్నారు. ఆమెను స్మరించుకుంటూ. మంగళవారం పట్టణంలోని కుమార్ నారాయణ భవన్ లో సంతాప సభ నిర్వహించారు. కుమారుడు అరవింద్‌తోపాటు సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు వి, ప్రభాకర్. ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి బి, దేవారం. సంయుక్త మండలాల కార్యదర్శి బి, కిషన్, లూ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వి, ప్రభాకర్ మాట్లాడుతూ... గౌరమ్మ కు పార్టీతో విడదీయని సంబంధం ఉందని, అందర్నీ ప్రేమ ఆప్యాయతతో పలకరిస్తూ ఉండేదని అన్నారు .

పేదలకు అండగా.. సీఎంఆర్ఎఫ్



నవతెలంగాణ-డిచ్‌పల్లి

పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరం అని ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను ఇందల్ వాయి మండలంలోని ఇద్దరు లబ్ధిదారులకు మంగళవారం రాష్ట్ర ఆర్టీసీ కార్పొరేషన్ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, జిల్లా పరిషత్ ఆర్థిక ప్రణాళిక సంఘ సభ్యులు, ధర్పల్లి జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్ మంగళవారం పంపిణీ చేశారు. ఇందల్వాయి మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన బి. రాజన్న కు రూ.14వేలు, ఎం. భూమికకు రూ.12వేల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇందల్ వాయి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు లోలం సత్యనారాయణ, మండల సీనియర్ నాయకులు, ఉపసర్పంచ్ ఫోరం అధ్యక్షులు ఉపసర్పంచ్ రఘునథన్ రాము, బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

నిధుల మంజూరుపై హర్షం

నవతెలంగాణ-ధర్పల్లి

మండలంలోని దమ్మన్నపేట్ గ్రామానికి చెందిన యాదవ, మాల సంఘాలకు రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్ మోహన్ సిడిపి నిధుల నుండి యాదవ సంఘ భవనానికి 5 లక్షలు, మాల సంఘానికి 3 లక్షలు నిధులు మంజూరు చేయడంతో గ్రామస్తులు హర్షం వెక్తం చేశారు. మంగళవారం సర్పంచ్ కొండా శేఖర్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే స్వగృహంలో గ్రామస్తులు కలిసి ప్రొసీడింగ్ కాపీలను అందుకున్నారు. అనంతరం ఆయాసంఘాల సభ్యులు ఎమ్మెల్యే, జెడ్పిటిసిలను సన్మానించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్, ఆయా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ప్రాచీన చరిత్రకు నిలయం తెలంగాణ ప్రాంతం

● వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రవీందర్
నవతెలంగాణ-డిచ్‌పల్లి


తెలంగాణ ప్రాంతం ప్రాచీన చరిత్రకు నిలయమని నిజామాబాద్ చరిత్ర కూడా ఎంతో ప్రాచీనమైనదని తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ డాక్టర్ డి రవీందర్ గుప్తా అన్నారు. తెలంగాణ యూనివర్సిటీ మెయిన్ క్యాంపస్‌లో న్యాయ కళాశాల సెమినార్ హాల్‌లో మంగళవారం ఆరంభమైన తెలంగాణ చరిత్ర కాంగ్రెస్ సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. చరిత్ర కాంగ్రెస్ సమావేశాల ద్వారా అనేక చారిత్రక అంశాలు వెలుగులోకి వస్తాయని వైస్ ఛాన్సలర్ ఆశాభావం వ్యక్తం చేశారు. సుప్రసిద్ధ చరిత్రకారులు హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు ఆచార్య కె ఎస్ ఎస్ శేషన్ సదస్సులో విశిష్ట అతిథిగా పాల్గొని కీలక ప్రసంగం చేశారు. "నిజాం సంస్థానంలో ఆనాటి రైల్వే వ్యవస్థ"అనే అంశం పైన ఆయన చేసిన ప్రసంగంలో అనేక ఆసక్తికరమైన అంశాలు వెల్లడించారు. నిజాం నాటి రైల్వే వ్యవస్థ ద్వారా ఆనాటి సంస్థానంలో ఏర్పడిన సామాజిక, ఆర్థిక పరివర్తనల గురించి వివరించారు. ఆరంభ కార్యక్రమంలో హర్యానాలోని కురుక్షేత్ర విశ్వవిద్యాలయం చరిత్ర విభాగం విశ్రాంత ఆచార్యులు రవీంద్ర కుమార్ శర్మ, తెలంగాణ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ విద్యావర్ధిని, ప్రముఖ చరిత్రకారులు ఆచార్య కే అర్జునరావు, డాక్టర్ జై కిసాన్, డాక్టర్ ఆర్ సూర్య కుమార్, ప్రసంగించారు. తెలంగాణ చరిత్ర కాంగ్రెస్ అధ్యక్షులు, ఉస్మానియా విశ్వవిద్యాలయం చరిత్ర విభాగం విశ్రాంత ఆచార్యులు వెంకటరాజం కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. తెలంగాణ చరిత్ర కాంగ్రెస్ కార్యదర్శి వీరేందర్ సదస్సు లక్ష్యాలను వివరించారు.సదస్సు సమన్వయకర్త ఆచార్య బాల శ్రీనివాస మూర్తి వక్తలను పరిచయం చేశారు. తెలంగాణ యూనివర్సిటీ రసాయన శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బి సాయిలు కార్యక్రమానికి స్వాగతం తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ సిహెచ్ ఆంజనేయులు, డాక్టర్ కే రవీందర్ రెడ్డి, డాక్టర్ మహమ్మద్ అబ్దుల్ కవి, ఆచార్య వి త్రివేణి, పలువురు చరిత్ర ఆచార్యులు, పరిశోధకులు పాల్గొన్నారు. రెండు రోజులపాటు జరిగే ఈ సదస్సు బుధవారం ముగుస్తుంది.



మాట్లాడుతున్న వీసీ రవీందర్‌గుప్త

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-రెంజల్



మండలంలోని ఎన్ఎస్ఎఫ్ స్టార్ (అంబేద్కర్ నగర్)లో సర్పంచ్ మధుర బాయి సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఐదు లక్షల రూపాయల వ్యయంతో రోడ్డు పనులను ప్రారంభించినట్లు ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మూసా, రఫిక్, వసంత్ కంబే, పాలకవర్గ సభ్యులు వందనబాయ్, మంగళ్ బాయ్, భగవాన్ తదితరులు పాల్గొన్నారు.